ప్రజాహితమే మా అభిమతం

# సాక్ష్యం

తెలుగు దినపత్రిక

Telangana

హైదరాబాద్
సోమవారం, 10 ఫిబ్రవరి 2025
Published from Hyderabad, Karim nagar & Nalgonda, Vijayawada.

సంపుటి: 16 | సంచిక: 40
పేజీలు: 08 | వెల: రూ.2:00

WWW.SAKSHYAM.COM




## నేడు మహా కుంభమేళాకు రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము

- త్రివేణి సంగమం దగ్గర పుణ్యస్నానం
- స్నానిక ఆలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు
- పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేస్తున్న పోలీసులు

మహా కుంభమేళాకు కోట్లాది మంది భక్తులు తరలివస్తున్నారు. త్రివేణి సంగమంలో పుణ్యస్నానాలు చేస్తున్నారు. ఆదివారం వరకు 41 కోట్ల మంది భక్తులు మహా కుంభమేళాలో పాల్గొన్నట్లు యూపీ ప్రభుత్వం తెలిపింది. కాగా భారత రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము మహా

మిగతా 2 లో..



## మణిపూర్ ముఖ్యమంత్రి బిరేన్ సింగ్ రాజీనామా

జాతుల మధ్య వైరంతో కొంతకాలంగా మణిపూర్ అల్లర్లు బీరెన్ సింగ్ పనితీరుపై వెల్లువెత్తుతున్న విమర్శలు మణిపూర్ ముఖ్యమంత్రి ఎన్ బిరేన్ సింగ్.. సీఎం పదవికి రాజీనామా చేశారు. ఈ మేరకు గవర్నర్ అజయ్ భల్లాకు రాజీనామా లేఖ అందజేశారు. కొంతకాలంలో మణిపూర్‌లో అల్లర్లు కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో బీరెన్ సింగ్ పనితీరుపై విమర్శలు వచ్చాయి. ఈ ఉదయం కేంద్రం హోం

మిగతా 2 లో..



# దద్దరిల్లిన దండకారణ్యం

## ఛత్తీస్‌గఢ్‌లో మరో భారీ ఎన్‌కౌంటర్

### బీజాపూర్ జిల్లాలో ఎదురుకాల్పులు

### భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య భీకరపోరు

- 31 మంది మావోయిస్టులు మృతి
- ఇద్దరు జవాన్లు మృత్యువాత
- కొనసాగుతోన్న భద్రతా బలగాల ఆపరేషన్
- దేశాన్ని నక్సల్స్ రహితంగా మార్చే దిశగా అడుగులు
- నక్సలిజం వల్ల ఏ పౌరుడూ ప్రాణాలు కోల్పోకూడదు

ఘటనపై కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా



ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ జిల్లాలో భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. ఎన్‌కౌంటర్‌లో 31 మంది మావోయిస్టులు హతమయ్యారు. మావోయిస్టుల కాల్పుల్లో ఇద్దరు జవాన్లు మృతిచెందారు. మరికొంత మంది జవాన్లకు గాయాలవ్వడంతో, ఆస్పత్రికి తరలించారు. ఇంద్రావతి నేషనల్ పార్క్ అడవుల్లో మావోయిస్టుల కోసం పోలీసుల బృందాలు గాలింపు కొనసాగిస్తున్నాయి. అటవీప్రాంతాన్ని జల్లెడ పడుతున్నాయి బలగాలు. ఈ ఏడాది బీజాపూర్‌లో ఇప్పటివరకు 56 మంది నక్సలైట్లు హతమయ్యారు. మొదటి ఎన్‌కౌంటర్‌లో 5 మంది .. రెండవ ఘటనలో 12 మంది.. మూడో ఎన్‌కౌంటర్లో మరో 8 మంది మృతి మావోయిస్టులు

మిగతా 2 లో..

WWW.SAKSHYAM.COM

తుపాకుల కాల్పుల మోతతో ఛత్తీస్‌గఢ్ మరోసారి దద్దరిల్లింది. ఛత్తీస్‌గఢ్‌లో మరో భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. దాదాపు 31 మంది మావోయిస్టులు పోలీసుల ఎదురుకాల్పుల్లో మృతిచెందారు. బీజాపూర్ జిల్లాలోని నేషనల్ పార్క్ ప్రాంతంలో ఎన్‌కౌంటర్ జరిగింది. పంచాయతీ ఎన్నికలకు ముందు బస్తర్ పోలీసులు మావోయిస్టుల కోసం కూంబింగ్ ఆపరేషన్ చేపట్టారు. ఈ క్రమంలో నేషనల్ పార్క్ సమీపంలో భద్రతా దళాలకు, మావోయిస్టులకు మధ్య ఎదురుకాల్పులు చోటుచేసుకున్నాయి. ఈ కాల్పుల్లో మావోయిస్టులు మృతిచెందారు. ఆదివారం ఉదయం నుంచి డీఆర్‌జీ, ఎస్‌టీఎఫ్ బలగాలకు, మావోయిస్టులకు మధ్య కాల్పులు జరుగుతున్నాయని బస్తర్ పోలీసులు తెలిపారు. ఛత్తీస్ గఢ్ లో జరిగిన ఎన్ కౌంటర్లో మొత్తం 31 మంది మావోయిస్టులు మృతి చెందినట్లు బస్తర్ ఏరియా ఐజీ సుందర్ రాజ్ వెల్లడించారు. బీజాపూర్ నేషనల్ పార్క్ సమీపంలోని అటవీ ప్రాంతంలో ఎన్ కౌంటర్ జరిగిందని ఆయన వెల్లడించారు. ఈ ఘటనలో ఇద్దరు జవాన్లు కూడా ప్రాణాలు కోల్పోయినట్లు తెలిపారు. మావోయిస్టుల కోసం ఇంకా సెర్చ్ ఆపరేషన్ కొనసాగుతుందని చెప్పారు.

## జమిలిపై ప్రధాని మోదీ రహస్య ఏజెండా

### ఇది ప్రజాస్వామ్యానికి ముప్పు

- దక్షిణ భారతదేశ ప్రజలు ఆలోచించాలి
- ప్రతిదాన్ని ఆక్రమించుకోడానికి మోదీ ప్రయత్నం
- రాజకీయ పార్టీలది పరిమిత పాత్ర
- ప్రపంచానికే రోల్ మోడల్‌గా తెలంగాణ
- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కీలక వ్యాఖ్యలు

ఒకే దేశం ఒకే ఎన్నిక నినాదం వెనక ఒకే వ్యక్తి ఒకే పార్టీ అనే ప్రధాని మోదీ రహస్య ఏజెండా ఉందని ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. కేరళలో మాతృభూమి అనే దినపత్రిక తిరువ నంతపురంలో నిర్వహిం చిన మాతృ భూమి ఇంటర్‌నేషనల్ ఫెస్టివల్ ఆఫ్ లెటర్స్ సదస్సుకు

మిగతా 3 లో..






## సీఎం పదవికి ఆతిశీ రాజీనామా

- లెఫ్టినెంట్ గవర్నర్ కు రాజీనామా లేఖ అందజేత
- ఢిల్లీ శాసనసభను రద్దుచేసిన గవర్నర్

ఢిల్లీ ముఖ్యమంత్రి పదవికి ఆతిశీ రాజీనామా చేశారు. ఈ మేరకు ఆదివారం ఉదయం లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనాను కలిసిన ఆతిశీ, తన రాజీనామా లేఖను

మిగతా 2 లో..

## బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు రెండూ ఒకటే

### కాంగ్రెస్‌తో పొత్తు కోసం బీఆర్ఎస్ ఆరాటం

### ఆప్ పార్టీ ఓటమితో కేటీఆర్ కొత్త ఎత్తుడగలు

రెండు పార్టీలు ఎంఐఎం ఆధీనంలో పనిచేస్తున్నాయి

బల్దియాపై బీజేపీ జెండా ఎగరాలి

మేయర్ పీఠాన్ని కమలం పార్టీ దక్కించుకోవాలి

కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కీలక వ్యాఖ్యలు



కేంద్ర బొగ్గు, గనుల మంత్రి, తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు జి కిషన్ రెడ్డి బీఆర్ఎస్, కాంగ్రెస్‌లపై నిప్పులు చెరిగారు. ఈ మేరకు ఓ ట్వీట్ చేసిన ఆయన బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు రెండూ ఒకటేనని అందులో పేర్కొన్నారు. ఢిల్లీలో అవినీతి పార్టీ ఆమ్ ఆద్మీ ఓడిపోవడంతో బీఆర్ఎస్ ఇబ్బందులో కూరుకపోయిందని, ఈ క్రమంలో బీఆర్ఎస్‌తో కాంగ్రెస్ పొత్తు పెట్టుకోవాలని బహిరంగ ఆహ్వానం ఇచ్చారంటూ విమర్శిం చారు. పాత స్నేహితులు తిరిగి కలవబో తున్నారని తెలిపారు. కేసీఆర్ కాంగ్రెస్‌తో తన ప్రయాణాన్ని ప్రారంభించారని, 2004లో ఆయన కూటమిగా ఎన్నికలలో పోరాడి మంత్రి అయ్యారంటూ గుర్తు చేశారు. ఇంకా, 2014లో తన పార్టీని కాంగ్రెస్‌లో

మిగతా 2 లో..

## తెలంగాణలో తొలి జీబీఎస్ మరణం

### 25 ఏళ్ల వివాహిత మృతి

తెలంగాణలో తొలి జీబీఎస్ మరణం నమోదు అయింది. సిద్దిపేట జిల్లా సీతారాంపల్లికి చెందిన 25 ఏళ్ల మహిళ..ఆసుపత్రిలో చికిత్స తీసుకుంటూ మృతి చెందింది. ఆమెకు ఐదేళ్లలోపు ఇద్దరు కుమారులు ఉన్నారు. ఆమెకు ఇటీవల కుమార్తె జన్మించింది. కుమార్తె జన్మించిన తర్వాత

మిగతా 2 లో..

## దక్షిణ మెక్సికోలో ఘోర ప్రమాదం

### ట్రక్‌ను ఢీ కొట్టి మంటల్లో చిక్కుకున్న బస్సు

### మెక్సికోలో 41 మంది సజీవ దహనం


దక్షిణ మెక్సికోలో ఘోర ప్రమాదం సంభవించింది. వేగంగా వెళుతున్న ఓ బస్సు అదుపుతప్పి ట్రక్కును ఢీ కొట్టింది. దీంతో బస్సులో మంటలు చెలరేగాయి. శనివారం తెల్లవారుజామున జరిగిన ఈ ప్రమాదంలో ట్రక్కు డ్రైవర్ తో పాటు బస్సులోని ప్రయాణికులు మొత్తం 41 మంది చనిపోయారు. ప్రమాద సమయంలో డ్రైవర్ సహా బస్సులో 48 మంది ప్రయాణికులు ఉన్నారని అధికారులు తెలిపారు. బస్సులో మంటలు చెలరేగడంతో ప్రయాణికులు సజీవ దహనమయ్యారు.

మిగతా 2 లో..

## కులగణన పూర్తిగా తప్పుల తడక

### బీసీ జనాభాపై రీ సర్వే చేయించాలి

- బీసీలను ఐదున్నర శాతం తగ్గించి చూపించారు
- 22 లక్షల మందిని లేనట్టుగా చూపించారు
- సీఎం రేవంత్ రెడ్డి బీసీలకు క్షమాపణ చెప్పాలి
- బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- తెలంగాణ భవన్‌లో పార్టీ బీసీ నేతలతో సమావేశం



బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలంగాణ భవన్ లో తమ పార్టీలోని బీసీ నేతలతో సమావేశం నిర్వహించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. ఇటీవల తీసుకువచ్చిన కులగణన సర్వే నివేదికలో బీసీ జనాభాను ఐదున్నర శాతం తగ్గించి చూపించారని ఆరోపించారు. దాదాపు 22 లక్షల మందిని లేనట్టుగా చూపించారని మండిపడ్డారు. బీసీ జనాభాను తగ్గించి చూపడంపై సీఎం

మిగతా 2 లో..

## కౌన్ బనేగా ఢిల్లీ సీఎం..?

హస్తినకు కాబోయే కొత్త ముఖ్యమంత్రి ఎవరు?

కమలదళంలో ఆ సత్తా ఉన్న నాయకులెవరు?



ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో అపూర్వ విజయం సాధించి సంబరాలు చేసుకుంటోంది కాషాయసేన. దాదాపు రెండున్నర దశాబ్దాల తర్వాత.. హస్తిన అధికారం చేజిక్కించుకున్న ఆ పార్టీ%% తదుపరి ముఖ్యమంత్రిగా ఎవరిని ఎంపిక చేయాలనే విషయంలో చర్చోపచర్చలు జరుపుతోంది. దీంతో, కీలకమైన ఢిల్లీ ముఖ్యమంత్రి పీఠం ఎవరికి దక్కనుందనేది పొలిటికల్‌గా ఆసక్తి రేపుతోంది.

3 లో

WWW.SAKSHYAM.COM

# సంపాదకీయం

## రాజ్యాంగ సవరణలు అవసరం

ఎస్సీ వర్గీకరణ విషయంలో తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం దేశానికి, ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తుందనడంలో సందేహం లేదు. ఇదో చారిత్రక నిర్ణయంగానే చూడాలి. అయితే కేవలం ఉద్యోగాల్లో మాత్రమే గాకుండా ప్రథమంగా రాజకీయ రిజర్వేషన్లు దక్కాలి. అది కూడా ఎల్లకాలం ఒకే కుటుంబానికి ఎస్సీ రిజర్వేషన్లు దక్కరాదు. అంతేగాకుండా ఒకే కుటుంబం రిజర్వేషన్లు తన్నుకుపోవడం కూడా సరికాదు. నిజానికి నిజమైన ఉద్యమం ఇక్కడే మొదలు కావాలి. మందకృష్ణ వీలయితే రాజకీయ ఉద్యమం మొదలు పెట్టాలి. రాజకీయ పదవుల్లో రిజర్వేషన్లు రావాలన్న నినాదం ఎత్తుకోవాలి. తెలంగాణలో తీసుకుంటే కాకాగా పేరున్న వెంకటస్వామి కుటుంబమే మూడు రాజకీయ పదవులు పొందింది. ఇదో రకంగా రిజర్వేషన్లను అపహాస్యంచేయడమే. ఇది ఒకక ఎస్సీల్లోనే కాదు..అన్ని స్థానాల్లో కుటుంబానికి ఒక్కటే సీటు అన్న నినాదం రావాలి. నినాదం కాస్తా రాజ్యాంగ నిర్ణయం కావాలి. కేంద్రంలోసోనియా కుటుంబంలో మూడు పదవులు అంటే ముగ్గురు ఎంపిలుగా ఉన్నారు. తెలంగాణలోనే కెసిఆర్ కుటుంలో నలుగురై దుగురు, చంద్రబాబు కుటుంబంలో నలుగురైదుగురు ఉంటున్నారు. ఓవైసీ కుటుంబంలో ఇద్దరు అన్నదమ్ముల్లో ఇద్దరికిద్దరు జీవితాంతం ఎంపిగా, ఎమ్మెల్యేగా ఉంటున్నారు. ఇలాంటి వాటిపై ఆంక్షలు ఉండాలి. ఒకే కుటుంబ మూలాలు ఉన్న వారికి ఒక్కటే సీటు అన్న రాజ్యాంగ నిర్ణయం రావాలి. ఒక్కరు రెండు పర్యాయాలకు మించి రాజకీయ పదువులు పొందకుండా చూడాలి. ఎస్సీవర్గీకరణ నేపథ్యంలో ప్రజలంతా ఇలాంటి పోరాటాలు చేయాలి. వేల ఏళ్లుగా షెడ్యూల్డ్ కులాలు అట్టడుగు స్థాయిలో ఉంటున్నారు. వీరంతా వేల సంవత్సరాలనుంచి సామాజిక హక్కులు దక్కకుండా అస్పృశ్యత, అంటరాని తనాన్ని అనుభవించారు.వారికి రాజకీయంగా కూడా పదవులు గట్టిగా దక్కడం లేదు. దక్కినా బిచ్చం మాదిరిగా వేస్తున్నారు. రిజర్వేషన్లు ఉండబట్టి వీరంతా అక్కడక్కడా కొంత ప్రాతినిధ్యం పొందుతున్నారు. రాజ్యాంగంలో15 శాతం రిజర్వేషన్లు కల్పించారు. అయితే ఈ రిజజర్వేషన్లు కూడా కొందరికే దక్కుతు న్నాయి. ఇప్పుడు ఎస్సీ వర్గీకరణ కారణంగా కొంత మెరుగు పడవచ్చు. మాదిగ ఉపకులాల్లో మరీ అధ్వాన్నంగా ఉన్న వారెందరో ఉన్నారు. షెడ్యూల్డ్ కులాల్లో (ఎస్సి)59 ఉపకులాలు ఉన్నాయని లెక్కలు చెబుతున్నాయి. అయితే ఇందులో ప్రధానంగా ఉన్న కులాలు మాదిగ, మాలలు. ఇందులోనూ మాలలే ఎక్కువ శాతం రిజర్వేషన్లు అనుభవిస్తున్నారు. జనాభాపరంగా అత్యధికంగా ఉన్నప్పటికీ సామాజికంగా బాగా వెనుకబడ్డ కులం మాదిగ వర్గం మాత్రమే. మాదిగ కులంలోనూ ఇంకా అట్టడుగు స్థాయికి చెందిన డక్కలి వంటి వారు ఉన్నారు. మెజారిటీ జనాభా గల మాదిగ కులానికి రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్లలో తగిన వాటా దక్కకపోవడమే కారణంగానే మందకృష్ణ ఉద్యమించాల్సి వచ్చింది. కానీ రాజకీయాలు పెత్తందార్లు, ఉన్నత వర్గాల చేతుల్లో ఉన్న కారణంగా మాదిగల రిజర్వేషన్ పోరాటం మూడు దశాబ్దాలుగా కొనసాగింది. వీరి మధ్య అసమానతల నేపథ్యంలో మాల, మాదిగల మధ్య వైరుధ్యం పెరిగింది. అందుకే తమజాతికి న్యాయం జరగాలన్న పట్టుదలతో మంద కృష్ణమాదిగ నేతృత్వంలో 1994న మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఏర్పడింది. దీని ఆధ్వర్యంలో ఎస్సి రిజర్వేషన్ వర్గీకరణ ఉద్యమం మొదలైంది. దీంతో అనాటి ఉమ్మడి ఎపి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 1996లో వర్గీకరణ అంశంపై జస్టిస్ పి.రామచంద్ర రాజు కమిషన్ నియమించారు. ఈ కమిషన్ షెడ్యూల్డ్ కులాల్ని వెనకబాటుతనం ఆధారంగా ఎ, బి, సి, డిలుగా వర్గీకరణ చేయాలనీ సిఫార్సు చేసింది. ఎస్సి రిజర్వేషన్ వర్గీకరణను విద్య, ఉద్యోగాల్లో వర్తింప చేయాలని సూచించింది. ఈ కమిషన్ నివేదిక మేరకు 2000 నుంచి అమలు పరిచారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఎస్సి ఉప వర్గీకరణను సుప్రీంకోర్టులో సవాల్ చేయడంతో 2004లో కొట్టివేశారు. దీంతో మాదిగ ఉప కులాలు నిరసన వ్యక్తం చేసి, వర్గీకరణ చట్టబద్ధతకై కేంద్రంపై ఒత్తిడి తెచ్చారు. ఈ నేపథ్యంలో అప్పటి కేంద్ర ప్రభుత్వం 2007లో ఉషా మెహ్రా కమిషన్‌ను నియమించినది. ఈ కమిషన్ కూడా రిజర్వేషన్ల వర్గీకరణ అవసరమని నొక్కి చెప్పింది. కానీ ప్రభుత్వాలు ఓట్ల రాజకీయం కోసం ఇన్నాళ్లు దాటవేశారు. అయినా చివరకు పోరాటానికి గుర్తింపు దక్కింది. సుప్రీంకోర్టు కూడా ఈ విషయంలో వాస్తవాలు గుర్తించి వర్గీకరణకు ఆమోదం ఇచ్చింది. సుప్రీం కోర్టు తీర్పులో ఎస్సి కులాల్లో ఎక్కువ, తక్కువలున్నాయని దేశం గుర్తించింది. సామాజిక, ఆర్థిక స్థితిగతుల గణాంకాలు సేకరించి, వాటి ఆధారంగా ఉపవర్గీకరణ చేయాలనీ స్పష్టం చేసింది. మాదిగలు కన్నా తక్కువ సంఖ్యా బలం ఉన్న మాలల ఇంతకాలం రిజర్వేషన్‌లను అనుభవించారు. ఎస్సి వర్గీకరణపై సుప్రీం కోర్టు తీర్పును అధ్యయనం చేసిన తెలంగాణ ప్రభుత్వం , తీర్పును అమలు చేసేందుకు అసెంబ్లీ వేదికగా చర్చించి ఆమోదించడం శుభపరిణామం. ఈ క్రమంలో వీరికి రాజకీయంగా కూడా రిజర్వేషన్లు దక్కాల్సి ఉన్నాయి. దేశంలోని అన్ని రాష్ట్రాలు తెలంగాణను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాల్సి ఉంది. కేంద్రం కూడా రాజకీయ రిజర్వేషన్లలో వీరి వాటాను గుర్తించి రాజ్యాంగ సవరణలు చేస్తే మరీమంచిది. పనిలో పనిగా రాజకీయ రిజర్వేషన్లలో మార్పులు తీసుకుని రావాల్సిన ఆగత్యం గుర్తించాలి. ఎస్సి రిజర్వేషన్ వర్గీకరణతోనే దళితుల్లో సామాజిక న్యాయం సాధ్యం కాదు. దీన్ని క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్లాలి. అన్ని రంగాలలో వీరిని ముందుకు తీసుకువెళ్లాలి. ప్రస్తుతం తెలంగాణ ప్రభుత్వం ఆమోదించిన ఎస్సి వర్గీకరణను విద్య, ఉద్యోగాలతో పాటు రాజకీయాల్లో కూడా వీరికి ప్రాధాన్యం దక్కేలా చేయాలి. ప్రభుత్వ పథకాలలో,కార్పొరేషన్ లోన్లలో కూడా ప్రాధాన్యం ఇవ్వాలి. జనాభా దామాషా, వెనుకబాటు ఆధారంగా జరుగుతున్న ఈ ఎస్సి వర్గీకరణను రాజకీయాల్లో కూడా దక్కినప్పుడే సంపూర్ణంగా న్యాయం చేకూరగలదు.

## దద్దరిల్లిన దండకారణ్యం



మొదటిపేజీ తరువాయి..

హతమయ్యారు. తాజా ఎన్‌కౌంటర్లో మరో 31 మంది మావోయిస్ట్‌లు మృతి చెందారు. 2026 మార్చి నాటికి మావోయిస్టులు లేకుండా చేస్తామని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా ప్రకటించిన విషయం తెలిసిందే.కేంద్ర హోంశాఖ లెక్కలు



ప్రకారం దేశంలో 2004-14తో పోలిస్తే 2014-23లో వామపక్ష తీవ్రవాద హింస 52 శాతం, మరణాల సంఖ్య 69శాతం తగ్గింది. మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో ముందస్తు ఆపరేషన్‌లు చేపట్టాలని గతేడాది కేంద్రమంత్రి అమిత్ షా భద్రతా బలగాలకు నిర్దేశించడంతో శక్తిమంతమైన మావోయిస్టు వ్యతిరేక కమిటీ ఏర్పాటైంది. ఈ కమిటీలో డీజీపీలు, సీఆర్‌పీఎఫ్, బీఎస్‌ఎఫ్‌ల డైరెక్టర్ జనరల్‌లు, ఇండో-టిబెటియన్ బార్డర్ పోలీసులు, ఇంటెలిజన్స్ బ్యూరో అధికారులున్నారు. ముందస్తు ఆపరేషన్‌ల ఫలితం ఇప్పుడు కనిపిస్తోంది. జరుగుతున్న పరిణామాలు చూస్తుంటే అమిత్‌షా తన లక్ష్యాన్ని నేరవేర్చుకుంటారనే విశ్లేషణలు వినిపిస్తున్నాయి. అంతెందుకు అబూజ్‌మడ్. మావోయిస్టుల కార్యకలాపాలకు అడ్డా. ఇప్పుడలాంటి కీలకమైన ప్రాంతం కూడా కేంద్ర బలగాల ఆధీనంలోకి వెళ్లింది. కొత్త ఏడాదిలో మావోయిస్టుల ఏరివేత చురుగ్గా సాగుతోందని అధికారులు చెబుతున్నారు. జనవరి 5న జరిగిన ఎన్‌కౌంటర్‌లో నలుగురు నక్సల్స్, అదే నెల 12న జరిగిన ఎదురుకాల్పుల్లో ముగ్గురు మావోయిస్టులు హతమయ్యారు. ఇక జనవరి 16న జరిగిన ఎన్‌కౌంటర్‌లో 12మంది మావోయిస్టులు చనిపోయారు. జనవరి 21న జరిగిన ఎదురుకాల్పుల్లో 16మంది నక్సల్స్ హతమయ్యారు. జనవరి 29న జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు నక్సల్స్ చనిపోయారు. తాజా ఎన్‌కౌంటర్‌లో మరికొందరు మావోయిస్టులు చనిపోయారు. ఫిబ్రవరి 2న జరిగిన ఎన్‌కౌంటర్‌లో 12మంది మావోయిస్టులు ప్రాణాలు వదిలారు. ఇక ఈ ఎన్‌కౌంటర్‌తో కలిపి, ఈ ఏడాదిలో ఇప్పటివరకు జరిగిన ఎన్‌కౌంటర్లలో మొత్తం 60మంది మావోయిస్టులు హతమయ్యారని గణాంకాలు చెబుతున్నాయి. ఇది మావోయిస్టులకు పెద్ద ఎదురుదెబ్బగా పోలీసులు భావిస్తున్నారు.

ఈ ఘటనపై కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా స్పందించారు. దేశాన్ని నక్సల్స్ రహితంగా మార్చే దిశగా భద్రతాదళాలు భారీ విజయాన్ని సాధించాయని తెలిపారు. వచ్చే ఏడాది మార్చినాటికి నక్సలిజాన్ని పెకిలించివేస్తామని 'ఎక్స్' వేదికగా పునరుద్ఘాటించారు. "ఛత్తీస్‌గఢ్‌లో చేపట్టిన భారీ ఆపరేషన్‌లో 31 మంది మావోయిస్టులను భద్రతాబలగాలు మట్టుబెట్టాయి.

అదేవిధంగా పెద్ద మొత్తంలో ఆయుధాలు, మందుగుండు సామగ్రిని స్వాధీనం చేసుకున్నాయి. మానవత్వానికి వ్యతిరేకమైన నక్సలిజాన్ని అంతం చేసే ప్రయత్నంలో ఇద్దరు జవాన్లను కూడా కోల్పోయాం. ఈ అమరవీరులకు దేశం ఎప్పుడూ రుణపడి ఉంటుంది. 2026 మార్చి 31 నాటికి దేశంలో నక్సలిజాన్ని పూర్తిగా నిర్మూలిస్తామనే సంకల్పాన్ని కూడా పునరుద్ఘాటిస్తున్నాను. దేశంలోని ఏ పౌరుడూ దాని కారణంగా ప్రాణాలు కోల్పోకూడదు" అని అమిత్ షా పేర్కొన్నారు.

## బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు రెండూ ఒకటే



మొదటిపేజీ తరువాయి..

విలీనం చేస్తానని హామీ ఇచ్చారని ఎద్దేవా చేశారు. "బీఆర్ఎస్, కాంగ్రెస్ ఒకటేనని బీజేపీ మొదటి నుంచి చెబుతూనే ఉంది. ఒకే గూటి పక్షులు ఎలాగైనా కలిసి వస్తాయి. అవినీతి, మైనారిటీ సంతృప్తి, వంశపారంపర్య రాజకీయాలు, అధికార దాహం ఈ రెండు పార్టీలకు సాధారణం. కాంగ్రెస్ పార్టీ, బీఆర్ఎస్ పార్టీలు.. మతతత్వ ఎంఐఎం పార్టీ చేసిన ఒప్పందంలో మంచి స్నేహితులు అయ్యాయని తెలంగాణ ప్రజలకు తెలుసు" అంటూ మంత్రి కిషన్ రెడ్డి ఆయన విమర్శించారు. మరోవైపు బల్దియా బాద్‌షాగా బీజేపీ నిలవాలన్నారు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి. హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ మేయర్ పీఠాన్ని కమలం పార్టీ దక్కించుకోవాలన్నారు ఆయన. ఈ ఏడాది చివరలో జరగనున్న గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో బీజేపీ గెలవాలన్నారు కిషన్ రెడ్డి. మజ్లిస్ అహంకాపూరితంగా వ్యవహరిస్తోందన్నారు కేంద్ర మంత్రి. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో మజ్లిస్ కోరలు పీకాలని బీజేపీ లీడర్లు, కేడర్‌కు ఆయన పిలుపునిచ్చారు. బల్దియా భవనంపై బీజేపీ జెండాను ఎగురవేయడానికి పార్టీ నేతలు, కార్యకర్తలు సమాయత్తం కావాలన్నారు కిషన్ రెడ్డి. గత పదేళ్లలో బీఆర్ఎస్ పరిపాలన చూశామని, ఇప్పుడు కాంగ్రెస్ పాలనలో పరిస్థితి మరింత అస్తవ్యస్తంగా మారిందని ఆరోపించారు కిషన్ రెడ్డి. హైదరాబాద్ సెంట్రల్ జిల్లా బీజేపీ అధ్యక్షుడిగా లంకెల దీపక్ రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమానికి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, రాజ్యసభ సభ్యుడు లక్ష్మణ్, మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రా రెడ్డి, మాజీ ఎంపీ గరికపాటి మోహన్‌రావు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి బీజేపీ కార్యకర్తలు పెద్దఎత్తున హాజరయ్యారు.

## కులగణన పూర్తిగా తప్పుల తడక



మొదటిపేజీ తరువాయి..

రేవంత్ రెడ్డి బీసీలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కులగణన పూర్తిగా తప్పుల తడక అని, అశాస్త్రీయం అని విమర్శించారు. కులగణన చిత్తు కాగితంతో సమానమని ఓ కాంగ్రెస్ ఎమ్మెల్సీ తగలబెట్టాడని వెల్లడించారు. బీసీ జనాభాపై రీ సర్వే చేసి లెక్కలు తేల్చాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. కులగణనలో కేసీఆర్, కేటీఆర్ పాల్గొనలేదని కాంగ్రెస్ నేతలు ఆరోపిస్తున్నారని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అయితే కాంగ్రెస్ బీసీ రాజకీయాలకు కౌంటర్ సిద్ధం చేస్తోంది బీఆర్ఎస్. పార్టీలోని బీసీ నేతలతో సమావేశమైన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్.. కులగణన సర్వేలోని తప్పిదాలను ప్రజల్లోకి తీసుకెళ్లే దిశగా ముందుకు సాగాలని నేతలు, శ్రేణులకు సూచించారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌లో బీసీలకు అనేక హామీలు ఇచ్చింది కాంగ్రెస్. ఇందులో ఏ ఒక్క హామీని కూడా కాంగ్రెస్ నెరవేర్చలేదని ఆరోపిస్తున్న బీఆర్ఎస్.. ఇదే విషయాన్ని ప్రజలకు తెలియజేసేందుకు కామారెడ్డిలోనే సభను ఏర్పాటు చేయాలని ప్లాన్ చేస్తోంది. పార్టీ నేతలతో జరిగిన సమావేశంలో ఈ అంశం కూడా చర్చకు వచ్చింది. కాంగ్రెస్‌కు ఈ అంశంలో గట్టి కౌంటర్ ఇవ్వాలంటే కామారెడ్డిలో అప్పుడు ఆ పార్టీ పెట్టిన స్థలంలోనే తాము కూడా ఓ సభను నిర్వహించాలని బీఆర్ఎస్ నిర్ణయించింది. ఈ సభ ద్వారా బీసీలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ఏ విధంగా విస్మరించిందనే అంశాలను ప్రజలకు వివరించడంతో పాటు తాము బీసీలకు ఇప్పటివరకు ఏం చేశాం.. మళ్లీ అధికారంలోకి వస్తే బీసీల కోసం ఏం చేస్తామనే అంశాలను బీఆర్ఎస్ వివరించే అవకాశం ఉందని తెలుస్తోంది. కులగణన సర్వేను తీవ్రంగా తప్పుబడుతున్న బీజేపీ.. ముస్లింలను బీసీల్లో ఎలా చేరుస్తారంటూ కాంగ్రెస్ ప్రభుత్వ తీరును తీవ్రంగా తప్పుబడుతోంది. దీనిపై బీజేపీ పోరాటం చేస్తుందని ఆ పార్టీ నేతలు ప్రకటించారు. కులగణన సర్వేను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కాంగ్రెస్.. ముస్లింలను బీసీల్లో చేర్చడాన్ని వ్యతిరేకిస్తూ ప్రజల్లోకి వెళ్లాలని బీజేపీ ప్లాన్ చేస్తుండటంతో.. ఈ అంశంపై తాము కూడా సీరియస్‌గానే పోరాటం చేయాలని బీఆర్ఎస్ భావిస్తోంది.

## తెలంగాణలో తొలి జీబీఎస్ మరణం

మొదటిపేజీ తరువాయి..

నెల రోజుల కిందట నరాల నొప్పులతో అనారోగ్యం బారిన పడింది. దీంతో కుటుంబ సభ్యులు సిద్దిపేట, హైదరాబాద్‌లోని నిమ్స్, ప్రైవేటు ఆసుపత్రుల్లో చికిత్స చేయించారు. ఇలా ఆమె వైద్యానికి లక్షలు ఖర్చు చేశారు. అయినా ఫలితం లేకుండాపోయింది. చివరికి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆమె ప్రాణాలు కోల్పోయారు. మహారాష్ట్రలోని పుణెలో జీబీఎస్ కారణంగా పలువురు మృతి చెందారు. ఇప్పటికే చాలా మంది ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఈ వ్యాధితో మరణం సంభవించడం ఇదే మొదటిదని వైద్యులు తెలిపారు. జీబీఎస్ వ్యాధి సోకిన వారిలో శరీరమంతా తిమ్మిరిగా అనిపిస్తుందని.. తీవ్రమైన జ్వరం, వాంతులు వంటి లక్షణాలు కనిపిస్తాయని చెబుతున్నారు. ఈ జీబీఎస్ వ్యాధి గురించి ప్రజలు ఆందోళకు గురికావొద్దని వైద్యులు సూచిస్తున్నారు. బాధితుల్లో కొన్ని వారాల పాటు వ్యాధి లక్షణాలు ఉంటాయి. చికిత్సతో బాధితులకు నయం చేయొచ్చని అంటున్నారు.బ్యాక్టీరియా, వైరల్ ఇన్ఫెక్షన్ కారణంగా బలహీన రోగ నిరోధక శక్తి కలిగిఉన్న వ్యక్తులు ఈ జీబీఎస్ బారినపడే అవకాశాలు ఉంటాయని వైద్యులు వెల్లడించారు. శరీరానికి సోకిన ఇన్ఫెక్షన్‌కు ప్రతిస్పందించే రోగ నిరోధక వ్యవస్థ పొరపాటున నరాలపై దాడి చేసే అరుదైన పరిస్థితి ఇది అని వైద్యులు తెలిపారు.ముఖ్యంగా నరాలపైనే జీబీఎస్ ప్రభావం ఎక్కువగా ఉంటుంది. కలుషిత ఆహారం, నీటి ద్వారా బ్యాక్టీరియా సోకుతుందని వైద్యులు చెబుతున్నారు. అయితే, ప్రజలు భయాందోళనకు గురికావొద్దని, జీబీఎస్ అంటువ్యాధి కాదని, చికిత్సతో నయం చేయొచ్చని వైద్యులు వెల్లడించారు.



## సీఎం పదవికి ఆతిశీ రాజీనామా

మొదటిపేజీ తరువాయి..

సమర్పించారు. ఈ నేపథ్యంలోనే గవర్నర్ దిల్లీ శాసనసభను రద్దు చేశారు. మరోవైపు, కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఇంటికి బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా వెళ్లారు. దిల్లీ సీఎం విషయంపై చర్చించుకున్నట్లు తెలుస్తోంది. శనివారం వెలువడిన దిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో అధికార ఆమ్ ఆద్మీని బీజేపీ ఓడించింది. ఈ నేపథ్యంలో సీఎం పదవికి ఆతిశీ రాజీనామా చేశారు. ఆప్ నేత అరవింద్ కేజ్రీవాల్ మద్యం కుంభకోణంలో జైలు శిక్ష అనుభవించి గతేడాది సెప్టెంబర్‌లో బయటకు వచ్చాక ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేశారు. ప్రజలు మళ్లీ తనను మళ్లీ గెలిపించే వరకూ పదవిలో ఉండను అంటూ సీఎంగా ఆతిశీని ప్రతిపాదించారు. దీంతో ఆమె అనూహ్యంగా ఆతిశీ సీఎం పదవిని చేపట్టారు. ఈ ఎన్నికల్లో ఆప్ అధినేత కేజ్రీవాల్ సహా అగ్రనేతలు మనీశ్ సిసోదియా, సత్యేందర్ జైన్ ఓటమి పాలయ్యారు. ముఖ్యమంత్రి ఆతిశీ మాత్రం కాల్‌కాజీ నియోజకవర్గం నుంచి విజయం సాధించారు. ఒకదశలో వెనుకంజలో ఉన్న ఆమె ఆ తర్వాత పుంజుకుని బీజేపీ అభ్యర్థి రమేశ్ బిధూరిపై 3,521 ఓట్ల ఆధిక్యంతో నెగ్గారు.

## యూఎస్‌ఎయిడ్ ఉద్యోగుల ఆదేశాలపై స్టే

అధికారంలోకి వచ్చినప్పటి నుంచి అమెరికా ప్రెసిడెంట్ డొనాల్డ్ ట్రంప్ ఎడాపెడా ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌లు (కార్యనిర్వాహక ఉత్తర్వులు) జారీ చేస్తూ అన్ని దేశాలను కలవరపరుస్తున్నారు. ఈ క్రమంలో ట్రంప్ నకు మరో న్యాయస్థానం మొట్టికాయ వేసింది. వలస వచ్చిన వారికి పిల్లలు పుట్టినప్పుడు వారికి లభించే జన్మతః పౌరసత్వ హోదాను రద్దు చేస్తూ కార్యనిర్వాహక ఉత్తర్వులు జారీ చేసిన ట్రంప్ ను అడ్డుకున్న అమెరికా కోర్టులు.. తాజాగా అమెరికా అంతర్జాతీయ అభివృద్ధి సంస్థ (యూఎస్‌ఎయిడ్) ఉద్యోగుల విషయంలో కూడా కట్టడి చేసాయి.వేలాది మంది యూఎస్‌ఎయిడ్ ఉద్యోగులను ఉద్యోగాలు మానేసి 30 రోజుల్లోపు స్వదేశానికి తిరిగి రావాలని ట్రంప్ ఇచ్చిన ఆదేశాలను వారం రోజులపాటు నిలుపుదల చేస్తున్నట్లు యూఎస్ డిస్ట్రిక్ట్ కోర్ట్ జడ్జి కార్ల్ నిఖోల్స్ శుక్రవారం రాత్రి మధ్యంతర తీర్పు జారీ చేశారు. యూఎస్‌ఎయిడ్ ను శాశ్వతంగా మూసేస్తానని ట్రంప్ తన సొంత సామాజిక మాధ్యమం 'ట్రూత్ సోషల్' లో పోస్ట్ పెట్టిన కొన్ని గంటలకే ఆయన నిర్ణయానికి వ్యతిరేకంగా తాత్కాలిక తీర్పు వెలువడటం విశేషం.విదేశాల్లో యూఎస్‌ఎయిడ్ ఉద్యోగులు, వారి జీవిత భాగస్వాములు, చదువుకుంటున్న వారి పిల్లల భవిష్యత్తు అనిశ్చితంగా మారిన సమయంలో కోర్టు ఉత్తర్వులతో వారికి భారీ ఊరట లభించింది. అయితే ఈ విభాగానికి నిధులు ఆపేయాలని ట్రంప్ ఇచ్చిన ఉత్తర్వులను రద్దు చేయాలని ది అమెరికన్ ఫారెన్ సర్వీస్ అసోసియేషన్, ది అమెరికన్ ఫెడరేషన్ ఆఫ్ గవర్నమెంట్ ఎంప్లాయీస్ సంస్థలు చేసిన విజ్ఞప్తిని జడ్జి తిరస్కరించారు.ట్రంప్ ప్రభుత్వం ఆదేశించడంతో యూఎస్‌ఎయిడ్ లో ఇప్పటికే 500 మంది ఉద్యోగులు సెలవులపై వెళ్లగా, మరో 2,200 మంది శనివారం నాడే సెలవుపై వెళ్లాల్సి ఉంది.

## మణిపూర్ ముఖ్యమంత్రి బిరేన్ సింగ్ రాజీనామా

మొదటిపేజీ తరువాయి..

మంత్రి అమిత్ షాతో భేటీ అయ్యారు బీరెన్ సింగ్. ఈ సందర్భాలు పలు అంశాలపై సుదీర్ఘ చర్చ జరిగినట్లు తెలిసింది. సాయంత్రం సీఎం పోస్ట్‌కు రాజీనామా చేశారు బీరెన్ సింగ్. బీరెన్ సింగ్ తన రాజీనామా లేఖలో కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. ఇన్నేళ్ల పాటు మణిపుర్ ప్రజలకు సేవ చేసినందుకు గర్విస్తున్నట్లు చెప్పారు. తనకు ఈ గొప్ప అవకాశాన్ని కల్పించినందుకు కేంద్ర ప్రభుత్వానికి రుణపడి ఉంటానని ఆయన తెలిపారు. మణిపుర్ అభివృద్ధి కోసం తన హయాంలో చేపట్టిన చాలా ప్రాజెక్టులకు కేంద్ర సర్కారు నుంచి పూర్తి సహకారం లభించిందన్నారు.

ఫిబ్రవరి 10 నుంచి జరగనున్న మణిపుర్ అసెంబ్లీ సమావేశాల్లో ఈ అంశాలన్నీ లేవనెత్తుతామని కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన నేపథ్యంలో బీజేపీ హైకమాండ్ రంగంలోకి దిగి మణిపుర్‌లోని ఎన్‌డీఏ ప్రభుత్వంలో దిద్దుబాటు చర్యలకు పూనుకుంది. ఈక్రమంలోనే బీరెన్ సింగ్‌ను దిల్లీకి పిలిపించి, మణిపుర్ హింసాకాండతో ముడిపడిన పలు అంశాలపై ఆయనతో చర్చించింది. ఆ వెంటనే ఆయన ఇంఫాల్‌కు తిరిగొచ్చి రాజీనామా చేయడం గమనార్హం. మణిపర్‌లో దాదాపు రెండేళ్ల పాటు ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. మెయితీ, కుకీ తెగల మధ్య ఈ ఘర్షణలు జరిగాయి. 2023 సంవత్సరం మే 3న మొదలైన ఈ ఘర్షణల్లో ఎంతోమంది మాన, ప్రాణాలు నష్టం జరిగింది. దాదాపు 250 మందికిపైగా చనిపోయారు. 65వేల మందికిపైగా నిరాశ్రయులయ్యారు.



## నేడు మహా కుంభమేళాకు రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము


మొదటిపేజీ తరువాయి..

కుంభమేళాలో పాల్గొననున్నారు. నేడు ఉదయం రాష్ట్రపతి ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌కు వెళ్లనున్నారు. సోమవారం మధ్యాహ్నం 12 గంటలకు త్రివేణీ సంగమంలో పుణ్యస్నానం ఆచరించనున్నారు. అనంతరం గంగా పూజ, హారతి నిర్వహించనున్నట్లు రాష్ట్రపతి భవన్ ఓ అధికారిక ప్రకటనలో తెలిపింది. అనంతరం స్థానిక బడే హనుమాన్ ఆలయం, పవిత్రమైన అక్షయవత్ వృక్షాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. అలాగే కుంభమేళా ప్రదేశంలో ఏర్పాటు చేసిన 'డిజిటల్ కుంభ్ అనుభవ్ సెంటర్'ను పరిశీలిస్తారని రాష్ట్రపతి భవన్ ఆ ప్రకటనలో తెలిపింది. ప్రయాగ్‌రాజ్‌లో ఐదు గంటల పాటు రాష్ట్రపతి ముర్ము పర్యటన కొనసాగనుంది.రాష్ట్రపతి పర్యటన నేపథ్యంలో మహా కుంభమేళాలో భద్రత కట్టుదిట్టం చేశారు. ద్రౌపదీ ముర్ము పర్యటన సమయంలో ఆమె వెంట యూపీ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ఉంటారని సీఎంవో వెల్లడించింది. గతంలో భారత తొలి రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ కూడా కుంభమేళాకు హాజరయ్యారు. మహా కుంభమేళా జనవరి 13న ప్రారంభంకావడం తెలిసిందే. దేశ నలుమూలల నుంచి లక్షలాది మంది భక్తులు నిత్యం త్రివేణి సంగమానికి చేరుకుని పుణ్య స్నానాలు ఆచరిస్తున్నారు. విదేశీ భక్తులు కూడా భారీ సంఖ్యలో కుంభమేళాలో పాల్గొంటున్నారు. మహాశివరాత్రి రోజైన ఫిబ్రవరి 26 వరకు మహా కుంభమేళా కొనసాగనుంది. గంగా, యమున, సరస్వతీ నదుల సంగమాన్ని త్రివేణి సంగమంగా పరిగణిస్తుండటం తెలిసిందే. ఈ నెల 5న ప్రధాని నరేంద్ర మోదీ మహా కుంభమేళాలో పాల్గొని పుణ్యస్నానం ఆచరించడం తెలిసిందే.

## దక్షిణ మెక్సికోలో ఘోర ప్రమాదం

మొదటిపేజీ తరువాయి..

ఎనిమిది మంది మాత్రం తీవ్ర గాయాలతో బయటపడ్డారు. దక్షిణ మెక్సికోలోని టబాస్కో రాష్ట్రంలో జరిగిందీ ఘోర ప్రమాదం. స్థానికుల సమాచారంతో ప్రమాద స్థలానికి చేరుకున్న ఎమర్జెన్సీ టీమ్.. గాయపడిన వారిని ఆసుపత్రికి తరలించింది. బస్సులో 18 మంది ప్రయాణికులకు సంబంధించిన అవశేషాలను గుర్తించినట్లు అధికారులు తెలిపారు.



## మానసిక పరిస్థితి సరిగా లేక అనారోగ్యంతో మహిళ మృతి



**సాక్ష్యం న్యూస్ (పాపన్నపేట):** మానసిక పరిస్థితి సరిగా లేక అనారోగ్యంతో ఓ మహిళ మృతి చెందిన సంఘటన మండల ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ఏడుపాయల ఆలయ సమీపంలో చోటు చేసుకుంది.ఎస్సై శ్రీనివాస్ గౌడ్ కథనం మేరకు వివరాలు...నల్గొండ అడవిదేవునిపల్లికి చెందిన లక్ష్మీకోటేశ్వరీ(74) తన భర్త చనిపోయినప్పటి నుండి మానసిక పరిస్థితి సరిగా లేక తీర్థ యాత్రలకు తిరుగుతూ ఉంటుండేది.గత పదిహేను రోజుల క్రితం మాఘ అమావాస్య సందర్భంగా ఏడుపాయల ఆలయం వద్దకు వచ్చింది.అనారోగ్యంతో బాధపడుతూ...శనివారం రాత్రి సమయంలో ఆలయ సమీపంలో మృతి చెందింది. అటుగా వెళ్లిన స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం అందించారు.పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు.లక్ష్మీకోటేశ్వరీగా గుర్తించి కుటుంబీకులకు సమాచారం అందించారు.పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని మెదక్ జిల్లా ఆసుపత్రికి తరలించారు. మృతురాలి కొడుకు త్రివిక్రమ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

## కబడ్డీ విజేతలకు బహుమతులు అందజేత



**చిట్యాల ఫిబ్రవరి 09(సాక్ష్యం);** నల్లగొండ జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవర్ ఆదేశానుసారం మిషన్ పరివర్తన యువ తేజం లో భాగంగా చిట్యాల మండలంలో మండల స్థాయి కబడ్డీ పోటీలను నిర్వహించడం జరిగింది. ఈ పోటీలలో విజయం సాధించిన జట్లకు బహుమతి అందజేయడం జరిగింది. మొదటి బహుమతి ఆరెగూడెం కబడ్డీ జట్టుకురు ఐదు వేలు,

రెండవ బహుమతి వెంకటాపురం టీంకు రు రెండు వేల ఐదు వందలు,మూడవ బహుమతి పెద్దకాపర్తి టింకి రు పదిహేను వందలు నగదు బహుమతిని చిట్యాల ఎస్ఐ నకిరేకంటి ధర్మ విజేతలకు అందజేశారు.

## నూతన ఇసుక పాలసిలో గిరిజన సొసైటీలకు అన్యాయం జరుగుతే యుద్ధమే

**ఆదివాసీ మహిళ రాష్ట్ర నాయకురాలు వట్టం.సుభద్ర**



**ములుగు ప్రతినిధి ఫిబ్రవరి 9 (సాక్ష్యం)** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతన ఇసుక పాలసీ ద్వారా సింగిల్ టెండర్ విదనాన్ని తీసుకొచ్చి ఏజెన్సీ ప్రాంతంలోని సహజ సంపద ఇసుకను అక్రమంగా తొలకపోవాలని చూస్తే ఆదివాసీలు చూస్తూ ఊరుకోమని 5th షెడ్యూల్ భూభాగంలో గిరిజన చట్టాలను కాదని పేసా చట్టాన్ని వచించేవిదంగా ప్రభుత్వం పాల్పడితే ప్రభుత్వం పై ఎంతటి ఉద్యమనికైనా వెనుకడుగు వేసేది లేదని జల్ జంగిల్ జమీన్ పోరాటాన్ని మొదలు పెడతామని అన్నారు.ప్రభుత్వానికి ప్రజల మీద చిత్తశుద్ధి ఉంటే గిరిజనుల అభివృద్ధినే కోరితే ఎప్పుడో తెచ్చిన పాత పాలసీని కాదని నూతన ఇసుక పాలసిలో లోడింగ్ రేటు 4500 ఒక క్యూబిక్ మీటర్ ఇసుకకు 500 రూపాయలు డంపింగ్ ఒక ఎకరానికి 8 0000 రూపాయలు కౌలు ఇవ్వాలని ప్రభుత్వాన్నీ డిమాండ్ చేశారు .గతంలో ఇదే కాంగ్రెస్ ప్రభుత్వం సింగిల్ టెండర్ విదానం ద్వారా ఆదివాసీల కోట్ల సంపదను దోచుకున్నదని గుర్తు చేశారు ఇసుక అమ్మకాలలో ఒక క్యూబిక్ మీటర్ ఇసుకకు 650 రూపాయలకు అమ్మితే గిరిజన సొసైటీలకు కేవలం 220రూపాయలు మాత్రమే ఇచ్చి ఎక్కువ డబ్బులు దోచుకుంటున్నదే ప్రభుత్వమని గిరిజనుల సంపద దోచుకోవడానికే ప్రభుత్వం రైజింగ్ కాంట్రాక్టర్లు దోపిడీ చేస్తున్నారని నింద వేసే కుట్రలు చేస్తున్నదని ప్రభుత్వం కుటిల కుట్రలు చేస్తే తిప్పికొడతామని నూతన పాలసిలో గిరిజన ఇసుక సొసైటీలకు అన్యాయం చేస్తే ప్రభుత్వం పై యుద్ధం ప్రకటిస్తామని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గుణపాఠం చెప్తామని ఆదివాసీ రాష్ట్ర మహిళ నాయకులు వట్టం.సుభద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు

## మెగా వైద్య శిబిరం



**వ్యాధుల పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలి**

**ములుగు ప్రతినిధి ఫిబ్రవరి 09 (సాక్ష్యం)** కూరపాటి హాస్పిటల్ వారి సహకారం తో కూరపాటి ఫౌండేషన్ జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు మంగపేట ZPHS హై స్కూల్ లో ఉచితంగా మేఘా మెడికల్ క్యాంపు నిర్వహించడం జరిగింది సుమారుగా 200 మందికి పైగా అన్ని వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు ఈ సందర్భంగా డాక్టర్ కూరపాటి రమేష్ MS జనరల్ సర్జన్ మాట్లాడుతూ ఆధునిక జీవన విధానం లో వచ్చిన మార్పుల వలన ప్రజలు వారి ఆధునిక జీవన విధానంలో జంక్ ఫుడ్ కి అలవాటు పడి రోజుకు 5 లీటర్ల వాటర్ .పీచు పదార్థాలు తీసుకోకపోవడం వలన ఫైల్స్ , ఫిషర్,ఫిషలా వంటి వ్యాధులతో బాధపడుతున్నారు అలాంటి వ్యాధుల పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలని రోజుకు 5 లీటర్ల వాటర్ మరియు పీచు పదార్థాలు తీసుకోవాలని డాక్టర్ కూరపాటి రమేష్ గారు సూచించారు ఈ కార్యక్రమంలో డాక్టర్ కూరపాటి రాధిక M.S O.B.G స్త్రీ వైద్య నిపుణులు మాట్లాడుతూ స్త్రీలలో తరుచుగా వచ్చు గర్భసంచి సమస్యలు అండాశయా కంతులు గురించి మాట్లాడుతూ ఒకవేళ ఆపరేషన్ అవసరం అయితే ల్యాప్రో స్కోపిక్ ధ్వారా అతితక్కువ ఖర్చుతో ఆపరేషన్ చేస్తామని తెలియపరిచారు.

అనంతరం ఇద్దరు డాక్టర్స్ కి జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ తరుపున సన్మానం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలోకూరపాటి హాస్పిటల్ హనుమకొండ Dr..కూరపాటి రమేష్ M.S జనరల్ & ల్యాప్రో స్కోపిక్Dr.. కూరపాటి రాధిక M.S. O.B.C స్త్రీ వైద్య నిపుణులు మరియు వారి బృందం& జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కోడెల నరేష్ మరియు ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

## చెరువులో దూకి యువకుడి ఆత్మహత్య



**సాక్షం ఇందల్వాయి:** చెరువులో దూకి యువకుడు ఆత్మ హత్య చేసుకున్న ఘటన ఇందల్వాయి మండలం ఎల్లారెడ్డిపల్లిలో చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన అగు వం శీ (27) ఇంటి నుంచి వెళ్లి తిరిగి రాలేదు. ఆదివారం ఉదయం గ్రామ సమీపంలోని చెరువులో వంశీ మృతదే హం తేలింది.

మృతుడి తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని ఎస్సై మనోజ్ కుమార్ తెలిపారు.

## స్థానిక సంస్థల ఎన్నికలకు కాంగ్రెస్ శ్రేణులు సమాయత్తం కావాలి





- ✻ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కాంగ్రెస్ పార్టీ అందించిన సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకోవాలి
- ✻ కాంగ్రెస్ పార్టీ ఏడాది పాలనలో అనేక పథకాలను అమలు చేసినం
- ✻ ప్రజా ప్రభుత్వం ఏర్పాటు జరిగిన వెంటనే 6 గ్యారెంటీ లు అమలు చేసినం
- ✻ రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు డాక్టర్ దనసరి అనసూయ సీతక్క

**ములుగు ప్రతినిధి ఫిబ్రవరి 9 (సాక్ష్యం):** ములుగు జిల్లా గోవిందారావుపేట మండల కేంద్రంలోని PSR గార్డెన్ లో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడా కుల అశోక్ అధ్యక్షతన కాంగ్రెస్ పార్టీ మండల ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించగా ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు డాక్టర్ దనసరి అనసూయ సీతక్క ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు స్థానిక ఎన్నికలకు ఎప్పుడు వచ్చినా సిద్ధంగా ఉండాలని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు నుండి ఇప్పటి వరకు ప్రజా ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు వివరించాలని నాయకుల కార్యకర్తల మధ్య ఎలాంటి విభేదాలు ఉన్న మా దృష్టికి తీసుకు రావాలని అంతే తప్ప పార్టీ లైన్ దాటితే క్రమశిక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుంది.నాయకులు గ్రామాల్లో ఉన్న ప్రజలకు అందుబాటులో ఉండాలి బిఆర్ఎస్ పార్టీ నాయకులు సోషల్ మీడియాలో తప్పడు ప్రచారాలు చేస్తే వెంటనే ఖండించాలి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన ఏడాది కాలములో రైతులకు ఇచ్చిన మాట ప్రకారం 2 లక్ష రైతు రుణమాఫీ చేసినం 2ఉచిత విద్యుత్ 200 యూనిట్లు,మహిళకు ఉచిత బస్సు ప్రయాణం,గ్యాస్ సబ్సిడీ, రైతు భరోసా, BC కమీషన్ ఏర్పాటు, కులగణన చేపట్టినం, రైతు కమీషన్ ఏర్పాటు, విద్యా కమీషన్ ఏర్పాటు, వైశ్య కార్పొరేషన్,రైతు కూలీలకు రైతు భరోసా, సన్న వడ్లకు 500 బోనస్, సంవత్సరంలో 55 వేల ఉద్యోగాలు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత డీఎస్సీ వేయడమే కాకుండా ఉద్యోగాలు కూడా ఇచ్చాము.గ్రూప్ 1 పరీక్ష సక్సెస్ ఫుల్ చేశాము. SC వర్గీకరణ పూర్తి చేశాము.25 లక్షల మంది రైతులకు రుణమాఫీ కింద బ్యాంకుల లో 21 వేల కోట్ల రూపాయలు బ్యాంకులలో వేశాము.కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినాక కేవలం రైతుల కోసమే 55 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేశాము.తెలంగాణ తల్లి విగ్రహ ఆవిష్కరణ. జయ జయహే తెలంగాణ అధికారిక గేయం. తెలంగాణ కవులు కళాకారులకు గుర్తింపు కోటి రూపాయల నగదు పురస్కారం.గద్దర్ పేరిట నంది అవార్డులు ప్రకటన సంక్షేమ హాస్టల్స్ కి డైట్ చార్జీలు, కాస్మోటిక్స్ చార్జీలు పెంచినం.సంక్షేమ హాస్టల్ లలో పిల్లల కోసం మటన్ నెలకు రెండు సార్లు చికెన్ నాలుగు సార్లు పెట్టాలని నిర్ణయం తీసుకున్నాము. దావోస్ పర్యటనలో గత సంవత్సరం ఇప్పుడు కలిసి సుమారు 2 లక్షల 20 వేల కోట్ల రూపాయల పెట్టుబడులు తీసుకొచ్చాం.ప్రతి నియోజకవర్గంలో అభివృద్ధి కోసం సుమారు 15 నుండి 20 కోట్ల రూపాయల నిధులు విడుదల చేశాం.ప్రభుత్వ ఉద్యోగులకు ప్రతి నెల 1వ తారీఖు 5 వ తారీకు లోపల జీతాలు వేస్తున్నాము ఆరోగ్య శ్రీ సేవల కోసం వెయ్యి కోట్లు బిల్లులు చెల్లించాం తెలంగాణ రాష్ట్రంలో 55 లక్షల కుటుంబాలకు ఉచిత విద్యుత్ 200 యూనిట్లు జీరో బిల్లు ఇస్తున్నాం.గ్రామ పంచాయతీ కార్మికులకు వేతనాలు ఇస్తున్నాం. Ro FR పట్టా భూములకు కూడా రైతు భరోసా ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నాము.అర్హులైన వారికి ఇందిరమ్మ ఇళ్ళు ఇవ్వాలని వారికి ప్రభుత్వం నుండి 5 లక్షల రూపాయల సహాయం ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నాము.అర్హులైన అందరికి రేషన్ కార్డులు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నాము.ఉద్యోగ నియామకాలe కోసం జాబ్ క్యాలెండర్ విడుదల చేశాము అని ఇలా అనేక పథకాలను ప్రజల్లోకి కార్యకర్తలు తీసుకుపోవాలని మంత్రి అన్నారు .ఈ కార్యక్రమంలో కాం గ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడా కుల అశోక్,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్ తో పాటు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా బ్లాక్ మండల గ్రామనాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బస్సులో రూ.25 లక్షల చోరీ



- ✻ చెన్నై నుండి హైదరాబాద్ వెళ్తుండగా నార్కట్పల్లి వద్ద చోరీ
- ✻ టిఫిన్ చేసి వచ్చే లోపల డబ్బులు మాయం

**నార్కట్ పల్లి ఫిబ్రవరి 09 (సాక్ష్యం);** నార్కట్పల్లి మండల శివారులో ఆగి ఉన్న ప్రైవేటు ట్రావెల్స్ బస్సులో నుండి 25 లక్షల రూపాయలను చోరీ చేయడం జరిగింది.పూర్తి వివరాల్లోకి వెళితే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం బాపట్ల కు చెందిన వెంకటేష్ అనే వ్యక్తి 25 లక్షల రూపాయలతో AR 11A 0100 నంబర్ గల షామా సర్దార్ ట్రావెల్స్ బస్సు లో చెన్నై నుండి హైదరాబాద్ కి వెళుతుండగా ఆదివారం నాడు మార్గమధ్యలో నార్కట్పల్లి శివారులో ఉన్న పూజిత హోటల్ వద్ద ఉదయం ప్రయాణికుల అల్పాహారం కోసం బస్సు ఆపగా వెంకటేష్ తన బ్యాగును బస్సు సీట్లో పెట్టి టిఫిన్ చేయడానికి వెళ్లి తిరిగి వచ్చి చూడగా బ్యాగులో ఉన్న 25 లక్షల రూపాయలు కనిపించకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేయగా సిఐ కైగూరి నాగరాజు,ఎస్ ఐ డి క్రాంతి కుమార్ లు ఘటన స్థలానికి చేరుకుని బస్సులోని ప్రయాణికులను విచారణ చేసి సీసీ పూటేజీని పరిశీలించడం జరిగింది. బాధితుని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు.బాధితుల నిర్లక్ష్యం పట్ల కూడా పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.సీసీ పూటేజని పరిశీలించిన పోలీసులు అనుమానాస్పదంగా బ్యాగును తీసుకొని వెళ్తున్న వ్యక్తిని అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం.

## క్రీడాకారులకు వాలీబాల్ కిట్ పంపిణీ

- ✻ బీజేపీ నాయకులు డా జాడి రామరాజు నేత



**ములుగు ప్రతినిధి ఫిబ్రవరి 09 (సాక్ష్యం)** ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలం బుట్టాయిగూడెం గ్రామపంచాయతీ పరిధిలో బీజేపీ మండలఅధ్యక్షురాలు మాజీ సర్పంచ్ దుర్గం సమ్మక్క ఆధ్వర్యంలో బుట్టాయిగూడెం గ్రామపంచాయతీ పరిధిలో గల పానుగంటి విక్రమ్ వాలీబాల్ క్రీడాకారులకు బీజేపీ దళిత మోర్చా రాష్ట్ర అధికారప్రతినిధి డా జాడి రామరాజు నేత వాలిబాల్ క్రీడాకారులకు వాలిబాల్ నెట్ అందచేశారు ఈ సమావేశం లో మండల ప్రధానకార్యదర్శి కుమ్మరి సత్యం మహిళా మోర్చా అధ్యక్షురాలు . పానుగంటి సంగీత యువ మోర్చా అధ్యక్షులు జనగాం ఆనంద్ యువమోర్చా నాయకులు తిప్పనపల్లి సతీష్ చిట్యాల రూపేష్ జనగాం శివేష్ క్రీడాకారులు పాల్గొన్నారు

## ఉద్వేగ భరితం



✻కదిలించిన మాతాపితా కృతజ్ఞత పూజోత్సవం



**నవీపేట(సాక్ష్యం):** తల్లిదండ్రుల ఆత్మీయ అనురాగాలను స్మరించుకున్న విద్యార్థులు, చిలిపిగా చేసిన తప్పొప్పులను గుర్తుచేసుకొని కన్నీటి పర్యాంతమయ్యారు. ఈ ఘట్టం అందరినీ కదిలింప జేసింది. నవీపేట్ మండల కేంద్రంలోని లిటిల్ ఫ్లవర్ హైస్కూల్లో ఆదివారం మాత పితా కృతజ్ఞత పూజోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా విద్యార్థుల తల్లిదండ్రులకు ఆటల పోటీలు నిర్వహించారు. అనంతరం విద్యార్థులు వారి తల్లిదండ్రులకు పాద పూజనం చేసి ఆశీర్వాదాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ప్రముఖ మోటివేషనల్ స్పీకర్ తిరునగరి శ్రీహరి తల్లిదండ్రుల ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. దీనితో ఎమోషనల్ గా ఫీల్ అయిన విద్యార్థులు వారు చేసిన తప్పులను తల్లిదండ్రుల ముందు ఉంచి క్షమాపణలు కోరారు. తమను ప్రయోజకులుగా మార్చేందుకు తల్లిదండ్రులు పడుతున్న శ్రమను గుర్తుచేసుకొని వెక్కి, వెక్కి రోదించారు. ఒకరికి మించి ఒకరు తమ తల్లిదండ్రులతో ఉన్న అనుబంధాన్ని వివరిస్తూనే, తెలిసో తెలియక చేసిన తప్పులను వేదికపై వివరించి అందరిని కదిలింప చేశారు.ఈ కార్యక్రమం విద్యార్థులతో పాటు తల్లిదండ్రులకు మధుర జ్ఞాపకంగా మారనుంది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పిఆర్టియు జిల్లా అధ్యక్షులు పొద్దుటూరి మోహన్ రెడ్డి మాట్లాడుతూ పేరెంట్స్ వర్షిప్ డే లాంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. విద్యార్థులు ఎల్లప్పుడూ తల్లిదండ్రులకు కృతజ్ఞులుగా ఉండాలని సూచించారు. తల్లిదండ్రులు సైతం విద్యార్థులతో స్నేహితులుగా మెలిగి వారిలోని నైపుణ్యాలను వెలికి తీస్తూ ప్రోత్సహించాలని కోరారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలు అందరిని కంటతడి పెట్టించాయి. ఈ కార్యక్రమంలో పిఆర్టియు జిల్లా జనరల్ సెక్రెటరీ కిషన్, మండల అధ్యక్షులు పెద్దోళ్ళ భూమయ్య, మోటివేషనల్ స్పీకర్స్ మదం మహిపాల్, మాడెకర్ లక్ష్మణ్, శ్రేయ, రాజు, పాఠశాల కరస్పాండెంట్ హన్మాండ్లు,ప్రిన్సిపాల్ శ్రీనివాస్ ఉపాధ్యాయులు సాయి రెడ్డి, నర్సయ్య, శరత్, ప్రకాష్, రాము, ఆంజనేయులు, మహిళ ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

## అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకి గంగమ్మ తల్లి దివ్య దేవాలయముకు శంఖుస్థాపన మహోత్సవ పూజ



**ములుగు ప్రతినిధి ఫిబ్రవరి 09. (సాక్ష్యం)** పంచాయతీ రాజ్ శాఖ మంత్రివర్యులు దనసరి అనసూయ సీతక్క ఆదేశాలమేరకు, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ సూచనలమేరకు మండల అధ్యక్షులు చిటమట రఘు ఆధ్వర్యంలో ఏటూరునాగారం మండలంలోని శివపూర్ గ్రామంలో అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకి శ్రీ గంగమ్మ తల్లి దివ్య దేవాలయముకు శంఖుస్థాపన మహోత్సవ పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ఎండీ ఖలీల్ ఖాన్,జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి ఎండీ గౌస్ పాషా,పిఎసిఎస్ డైరెక్టర్ వంగపండ్ల రవి యాదవ్ ,మాజీ సర్పంచ్ చేల వినయ్ కుమార్,శివాపూర్ గ్రామ కమిటీ అధ్యక్షుడు సింగిరెడ్డి శ్రీరాములు,శ్రీరాములు రేగా నర్సక్క, గద్ద రాజు యాదవ్,మెట్టు రంజిత్ యాదవ్, కానబోయిన సాంబరాజు, భరత్, భాషబోయిన శ్రీను,తదితరులు పాల్గొన్నారు.

## నేటి ప్రజావాణి తాత్కాలికంగా వాయిదా...



**కామారెడ్డి, సాక్ష్యం, ఫిబ్రవరి 9 :** ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం ప్రతి సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం సమావేశ మందిరంలో నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా వాయిదా వేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఒక ప్రకటనలో తెలిపారు. శాసన మండల ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉన్నందున ఈ నిర్ణయం తీసుకోవడం జరిగిందనీ తెలిపారు. ఎన్నికల ప్రక్రియ ముగిసిన అనంతరం ప్రజావాణి కార్యక్రమం యధావిధిగా నిర్వహించబడుతుందని తెలిపారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించి జిల్లా యంత్రాంగానికి సహకరించాలని కోరారు. ప్రజల విజ్ఞాపనలు తీసుకోవడానికి కలెక్టరేట్ లోని రూం నెంబర్ 25 లో హెల్ప్ డెస్క్ ఏర్పాటుచేసినట్లు కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు. ప్రజల సమస్యల దరఖాస్తులు హెల్ప్ డెస్క్ లో అందజేయవచ్చని తెలిపారు.

## నేటి ప్రజావాణి కార్యక్రమం రద్దు

**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**

**ములుగు ప్రతినిధి ఫిబ్రవరి 09 (సాక్ష్యం)** నేడు (అనగా) ఫిబ్రవరి 10న, సోమవారం, ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ లెజిస్లేటివ్ కౌన్సిల్ టీచర్ కన్స్టిట్యూన్సీ ఎన్నికలు దృష్ట్యా మరియు అడ్మినిస్ట్రేటివ్ గ్రౌండ్స్ లో భాగంగా సోమవారం (ఈ నెల 10న) ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు, ఎన్నికల ప్రవర్తన నియ మావళి అమలులో ఉన్న నేపథ్యం లో ప్రజా వాణి కార్యక్రమం రద్దు చేయడంతో పాటు, ఎమ్మెల్సీ ఎన్నికల పూర్తయ్యే వరకు ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరగదని, ఎమ్మెల్సీ ఎన్నికలు పూర్తయిన తర్వాత యధావిధిగా ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వ హించడం జరుగుతుందని కలెక్టర్ అట్టి ప్రకటన లో వెల్లడించారు.

## దండకారణ్యంలో తుపాకుల మోత



* ఛత్తీస్ గఢ్ లో భారీ ఎన్ కౌంటర్
* 31 మంది మావోయిస్టులు మృతి
* ఇద్దరు జవాన్లు కూడా మరో ఇద్దరికి తీవ్ర గాయాలు.
* సరిహద్దుల్లో ఘటన
* మృతుల సంఖ్య పెరిగే అవకాశం

**ములుగు ప్రతినిధి ఫిబ్రవరి 9 (సాక్ష్యం)** ఛత్తీస్ గఢ్ దండకారణ్యంలో మరోమారు తుపాకుల మోత మోగింది. బీజాపూర్, నారాయణపూర్ జిల్లాల సమీపంలో ని మహారాష్ట్ర సరిహద్దులో ఇంద్రావతి నేషనల్ పార్క్ వద్ద ఇవాళ ఉదయం మావోయిస్టులకు, భద్రతా దళాలకు మధ్య జరిగిన ఎదురు కాల్పు ల్లో 31 మంది చనిపోయినట్లు సమాచారం. ఈ ఘటనలో ఇద్దరు జవాన్లు కూడా మృతి చెందారు. ఇద్దరు జవాన్లు గాయపడ్డారు. వారిని ఆస్పత్రికి తరలించి చికిత్సలు అందిస్తున్నారు. ఎన్ కౌంటర్ జరిగిన ప్రదేశం నుంచి ఆటోమేటిక్ ఆయుధాలు కూడా స్వాధీనం చేసుకున్నారు. ఛత్తీస్ గఢ్ నక్సలైట్లపై భద్రతా దళాలు నిరంతరం చర్యలు తీసుకుంటున్నాయి. మావోయిస్టుల ఏరివేతలో భాగంగా డీఆర్జీ, ఎస్టీఎఫ్, కోబ్రా బృందాలు గాలింపు కొనసాగిస్తున్నాయి. ఇందులో భాగంగా ఇవాళ ఉదయం పర్సేడ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఇంద్రావతి నేషనల్ పార్క్ ఆవరణలో కూంబింగ్ నిర్వహిస్తుండగా మావోయిస్టులు తారసపడ్డార ని, వారు కాల్పులు జరపడంతో తాము ఎదురు కాల్పులు ప్రారంభించామని ఏఎస్పీ చంద్రకాంత్ గోవర్ధ తెలిపారు. ఎదురు కాల్పులు ఇంకా కొన సాగుతూనే ఉన్నాయి. ఇప్పటి వరకు 31 మంది.చనిపోయినట్లు గుర్తించామని, ఇద్దరు జవాన్లు మృతి చెందారని చెప్పారు. ఇద్దరు జవాన్లు తీవ్ర గాయాలపాలవడంతో చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించినట్టు చెప్పారు. సంఘటనా స్థలంలో ఆటోమేటెడ్ ఆయుధాలను భద్రతా బలగాలు గుర్తించాయి. మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉంది.

## 60 ఏళ్ల వయసులో ఆత్మీయ సమ్మేళనం




*ఆకట్టుకున్న ఏడో తరగతి విద్యార్థులు

**నిజామాబాద్,(సాక్ష్యం):** నగరంలోని కస్బాగల్లిలో గల రాధాక్రిష్ణ విద్యాలయంలో జరిగిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆకట్టుకొంది. 60 ఏళ్లకు పైబడ్డ వయసుగల పూర్వ ఏడవ తరగతి విద్యార్థులు ఒకే వేదికపై కలవడం అందరిని మైమరిపింప జేసింది. 1973-74 సంవత్సరం 7వ తరగతి పూర్వ విద్యార్థుల సమ్మేళన కార్యక్రమాన్ని ఘనంగా జరుపుకున్నారు.మొదట గురువులతో కలిసి పూర్వ విద్యార్థులు జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం తమకు విద్యా బుద్ధులు నేర్పిన గురువులను ఘనంగా సన్మానించి పాదాభివందనాలు చేశారు. ఇదిలా ఉండగా, సోషల్ మీడియా ప్రాచుర్యంలోకి రావడంతో ఇలాంటి అపూర్వ ఘట్టాలు తెరపైకి వస్తున్నాయి. ఈ వేదికపై ఉన్న పూర్వ విద్యార్థులంతా 6 దశాబ్దాలకు పైబడ్డ వయసు కలవారే కావడం విశేషం. వారంతా బాల్య స్మృతులను గుర్తుచేసుకొని వృద్ధాప్యంలోనూ ఆనందంగా గడిపారు. ఈ సందర్భంగా గురువు బ్రహ్మచారిని సమత మాట్లాడుతూ 7వ తరగతి చదివి స్కూలు నుంచి బయటకు వెళ్లి 64 ఏళ్ల వయసులో ఉన్న పూర్వ విద్యార్థులు ఇంత శ్రమకు ఓర్చి కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమన్నారు. ఇది మీలో ఉన్న పట్టుదల, క్షువుకున్న స్కూలు, గురువులపై ఉన్న అభిమానానికి నిదర్శనమన్నారు. అయితే వయసులో ఉన్న మీరు ఇళ్లలో ఉండే పిల్లల్లో దేశభక్తి పెంపొందించాలని కోరారు. ప్రతి ఒక్కరూ సేవా దృక్పథం కలిగి ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు తాము చదువుకున్న స్కూలుకు ఏదైనా తమ వంతుగా సహకారం అందించాలన్న లక్ష్యంతో సింటెక్స్ వాటర్ ట్యాంక్, ఎలక్ట్రిక్ మోటారును స్కూలు హెడ్ మాస్టర్ కు అందజేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో గురువులు నాగయ్యా, పురం శంకర్ తదితరులు పూర్వ విద్యార్థులను ఆశీర్వదిస్తూ ఆశీర్వచనం చేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు కే. బాబు, ఏం. నాగభూషణం, మీసాల సుధాకర్ రావు, సీహెచ్. రాజారాం, ఏ.ఎస్. సాంబయ్యా, లక్ష్మీ నరసయ్యా, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

## రోజు రోజుకు పట్టు కోల్పోతున్న మావోయిస్టులు



* వరుసగా మావోయిస్టు లకు ఎదురు దెబ్బ
* నేషనల్ పార్క్ అటవీ ప్రాంతం లో బారీ ఎంకౌంటర్
* ఇప్పటి వరకు 31 మంది మావోయిస్టులు మృతి.
* ఇద్దరు జెవాన్ లు మృతి,
* మరో ఇద్దరు జీవ్వాన్లకు తీవ్ర గాయాలు

**ములుగు ప్రతినిధి ఫిబ్రవరి 09 (సాక్ష్యం):** బీజాపూర్ జిల్లా ఇంద్రావతి నది ప్రాంతం లోని నేషనల్ పార్క్ అటవీ ప్రాంతంలో భద్రతా బాలగాలకు మావోయిస్టులకు ఎదురు కాల్పులు.ఉదయం నుండి జరుగుతున్న ఈ ఎదురు కాల్పులు ఇప్పటి వరకు 31 మంది మావోయిస్టులు,ఇద్దరు జవాన్లు చనిపోయారు,మరో ఇద్దరు జెవాన్ లకు తీవ్ర గాయ్యాలయ్యాయి గాయపడిన ఇద్దరు సైనికులను మెరుగైన చికిత్స కోసం ఆసుపత్రికి తరలించారు. మృతుల సంఖ్య ఇంకా పెరిగే అవకాశం ఉంది. ఎన్కౌంటర్ స్థలం నుండి పెద్ద మొత్తంలో ఆయుధాలు, పేలుడు పదార్థాలు ఒక ak 47, ఒక SLR, ఇన్సాఫ్ రిఫైల్, 303 BPL లాంచర్ స్వాధీనం చేసుకున్నారు. అదనపు బాలగాలతో ఆ ప్రాంతమంతా గాలిస్తున్న భద్రతా బలగాలు ఈ విషయాన్ని బస్టర్ ఐజీ సుందర్ రాజ్ పీ ధ్రువీకరించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## అక్రమాస్తుల కేసులో అరెస్టయిన డీటీసీకి 14 రోజుల రిమాండ్

అక్రమాస్తుల కేసులో అరెస్టయిన ఉమ్మడి వరంగల్ జిల్లా రవాణా శాఖ ఉప కమిషనర్ (డీటీసీ) పుప్పాల శ్రీనివాస్కు అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) ప్రత్యేక కోర్టు 14 రోజుల రిమాండ్ విధించింది. దీంతో పోలీసులు అతనిని ఖమ్మం జైలుకు తరలించారు.వరంగల్: అక్రమాస్తుల కేసులో అరెస్టు అయిన ఉమ్మడి వరంగల్ జిల్లా రవాణా శాఖ ఉప కమిషనర్ (డీటీసీ పుప్పాల శ్రీనివాస్ 9కు అవినీతి నిరోధక శాఖ ప్రత్యేక కోర్టు 14 రోజుల రిమాండ్విధించింది. ఆదాయానికి మించి ఆస్తులు కలిగి ఉన్నాడనే సమాచారంతో హైదరాబాద్‌లోని శ్రీనివాస్ నివాసంతోపాటు మరో నాలుగు ప్రాంతాల్లో ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహించారు. రూ.4.04 కోట అక్రమాస్తులు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. దీంతో అతినిని అదుపులోకి తీసుకుని వైద్యపరీక్షలు నిర్వహించిన అనంతరం కోర్టులో హాజరుపరిచారు. న్యాయస్థానం 14 రోజుల రిమాండ్ విధించడంతో పోలీసులు ఖమ్మం జైలుకు తరలించారు.

ఉమ్మడి వరంగల్ జిల్లా రవాణా శాఖ ఉప కమిషనర్ (డీటీసీ) పుప్పాల శ్రీనివాస్ ఇళ్లల్లో అవినీతి నిరోధక శాఖ(ఏసీబీ) అధికారులు శుక్రవారం సోదాలు నిర్వహించి ఆదాయానికి మించిన ఆస్తులున్నాయని గుర్తించి అరెస్టు చేశారు, హనుమకొండ పలివేల్పుల రహదారిలోని దుర్గా కాలనీలో ఉంటున్న శ్రీనివాస్ ఇంటికి చేరుకున్న ఏసీబీ అధికారులు ఆదాయ పత్రాలు, దస్తావేజులు, స్థిర, చరాస్తులకు సంబంధించి విలువైన పత్రాలు స్వాధీనం చేసుకున్నారు. శ్రీనివాస్ స్వస్థలమైన జగిత్యాలతో పాటు హైదరాబాద్‌లోని ఆయన నివాసంలోనూ ఏకకాలంలో సోదాలు నిర్వహించారు.

## కొండగట్టు అభివృద్ధిని ప్రభుత్వం కొనసాగించాలి





* రూ. 1000 కోట్ల ప్రణాళికను ప్రభుత్వం అమలు చేయాలి
* రాజకీయాలకు అతీతంగా కొండగట్టు ఆలయ అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేయాలి
* కొండగట్టు ఆంజనేయ స్వామి వారిని దర్శించుకున్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

**జగిత్యాల:** బీఆర్ఎస్ పార్టీ హయాంలో మొదలుపెట్టిన కొండగట్టు అభివృద్ధిని కొనసాగించాలని, పెండింగ్ పనులను పూర్తి చేయాలని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కొండగట్టు అభివృద్ధికి రూ. 1000 కోట్లతో కేసీఆర్ ప్రణాళిక వేశారని, దాన్ని యధాతథంగా లేదా మరింత మెరుగైన ప్రణాళికను రూపొందించాలని అమలు చేయాలని ప్రభుత్వానికి సూచించారు. ఆదివారం నాడు ఎమ్మెల్సీ కవిత కొండగట్టు ఆంజనేయ స్వామివారిని దర్శించుకున్నారు.అనంతరం విలేకరులతో మాట్లాడుతూ... ప్రజలు పెద్ద ఎత్తున వచ్చే క్షేత్రంపై రాజకీయాలకు అతీతంగా ప్రభుత్వం దృష్టిపెట్టాలని, కొండగట్టు ఆలయ అభివృద్ధిని ఆపవద్దని ప్రభుత్వాన్ని కోరారు. కొండగట్టు రోడ్డు అభివృద్ధి చేయాలని స్థానికులు కోరుతున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం బాధాకరమని అన్నారు. కొండగట్టు ఆంజనేయ స్వామి వారి దేవాలయ అభివృద్ధికి బీఆర్ఎస్ ప్రభుత్వం ఎంతో కృషి చేసిందని గుర్తు చేశారు. రూ 25 కోట్లు ఖర్చు చేసి కొండపై నీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించామని, ఎస్సారెస్పీ నీటితో కొండపై రెండు ట్యాంకుల్లో నింపడానికి కనెక్షన్ ఇప్పించామని గుర్తు చేశారు. దేవుడి భూములను కాపాడడానికి ప్రణాళిక రూపొందించామని పేర్కొన్నారు.

## ఆంధ్ర బౌద్ధానికి స్ఫూర్తి స్థలం:శేఖర్ మహారాజ్



**నిజామాబాద్, సాక్ష్యం, ఫిబ్రవరి** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం బౌద్ధ అనవాలతో నిండివున్దన్న విషయం అవగతమే. ఆంధ్ర ప్రభుత్వం బౌద్ధానికి ప్రతీకైన అమరావతి ప్రాంతాన్ని రాష్ట్రానికి రాజధాని చేయడానికి సిద్ధంగా ఉన్నారు. ఉభయ గోదావరి జిల్లాల్లో ఆదరు, కొడవలి, జిలాకర్ర గూడెం బీహార్ నలందా యూనివర్సిటీకి ఇక్కడ బ్రాంచ్ గా ఉన్నట్లు ఆదారాలున్నాయి. ఎన్టిఆర్ జిల్లాలో ఘంటశాలలో బౌద్ధ ఆరామాలున్నాయి. విశాఖలో అవకపల్లిలో బౌద్ధ స్థూపాలు, గుంటూర్లో నాగార్జున యూనివర్సిటీలతో నిండివుంది. ఒకప్పుడు ఈ ప్రాంతమంతా బౌద్ధమైందిగా ఉండెడి. శనివారం నుంచి మంగళగిరిలో సాగుతున్న భారత నాస్తిక మేళాలో ముంబై నిజమాబాద్ చిట్యాల నుంచి ప్రతినిధులు హాజరైయ్యారు. అయితే ఆదివారం సాయంత్రం ఓ ప్రతినిధిఐన అంబేడ్కరైట్ నేత గ్యార శేఖర్ మహారాజ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ అమరావతిలో భవ్యమైన గౌతముడి విగ్రహం, బుద్ధ మ్యూజియంలో పురవాస్తుశాఖ వారు ఏర్పాటు చేసిన అనేక ప్రాచీన బౌద్ధ శిల్పాలు చూసిన అనంతరం తమకు చాల స్ఫూర్తినిచిందన్నారు. ఐతే తెలంగాణకు చెందిన ఎస్సీ ఎస్టీ బీసీ సంఘాల నాయకులు ఇట్టి అమూల్యమైన స్థలాలను పర్యటించాలని కోరారు. తమ బహుజన విముక్తి పోరాటానికి ఇవీ మరింత స్ఫూర్తినిస్తుందన్నారు. డాక్టర్ అంబేద్కర్ మన దేశ ప్రజలకు ఇచ్చిన భారతాన్ని తిరిగి బౌద్ధమయం చేయాలన్న పిలుపు సార్థకత ఉంటుందని శేఖర్ మహారాజ్ అన్నారు. ఇందులో జర్నలిస్ట్ అంగుళి మాలజీ, డి.ఎల్ మాలజీ, మూలనివాసి మాలజీ లతోపాటు 2రోజుల నాస్తిక మేళా, పర్యటనకు సంఘ సేవకురాలు మల్లిపూడి షర్మిల సహకారం అందించారు.

## ఐలాపురం జాతరలో కంటైనర్ ఆసుపత్రి



**ములుగు ప్రతినిధి ఫిబ్రవరి 09 (సాక్ష్యం)** ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలం ఐలాపురం జాతరకు వచ్చే భక్తులకు వైద్య శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లను చేశారు. పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క చొరవతో రూ.8.50 లక్షలతో కంటైనర్ ఆసుపత్రిని నిర్మించారు. ఓ వైద్యుడితో పాటు 4 బెడ్లను సమకూర్చారు.కంటైనర్ పరిసరాల్లో తాత్కాలిక బాత్రూం కూడా ఏర్పాటు చేశారు. కాగా, ఈనెల 12 నుంచి 15 వరకు జరగనున్న జాతరకు సుమారు 5 లక్షల మంది భక్తులు వచ్చే అవకాశం ఉందని పూజారులు తెలిపారు.

## పరీక్ష కేంద్రాల్లో నిఘా నేత్రాలు



*సెంటర్లను తనిఖీ చేసిన డిఐఈఓ రవికుమార్

**నిజామాబాద్,(సాక్ష్యం):** జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు జూనియర్ కళాశాలల్లో రెండవ విడత ప్రయోగ పరీక్షలు పకడ్బంది ఏర్పాట్ల మధ్య సజావుగా సాగుతున్నాయి. ఆయా సెంటర్లలో సిసి కెమెరాలను ఏర్పాటు చేసిన ఇంటర్ బోర్డు అధికారులు, నిర్వహణ తీరును నిరంతరం పరిశీలిస్తున్నారు. జిల్లాలోని పలు పరీక్ష కేంద్రాలను ఆదివారం జిల్లా ఇంటర్ విద్య అధికారి రవికుమార్ తనిఖీ చేశారు.నవిపేట మోడల్ జూనియర్ కళాశాల, నవోదయ జూనియర్ కళాశాల, మాక్లూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల, రెంజల్ మైనారిటీ రెసిడెన్షియల్ కళాశాలలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి పరీక్షల నిర్వహణ తీరును పరిశీలించారు.జిల్లా పరీక్షల నిర్వహణ కమిటీ సభ్యులు చిన్నయ్యా, రజియుద్దిన్ అస్లామ్, కనకమహాలక్ష్మి, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు జిల్లాలోని మరో 15 కేంద్రాలను తనిఖీ చేశారు. ప్రతి పరీక్ష కేంద్రంలో కెమెరాల పనితీరును ఇంటర్ విద్య అధికారి స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పరీక్షా కేంద్రంలో సీ సీ కెమెరాలను ఏర్పాటు చేసి జియో ట్యాగింగ్ చేసినట్లు తెలిపారు. కెమరాలు ఆగిపోకుండా ఎప్పటికప్పుడు తనిఖీ చేస్తూ పని చేసేలా చర్యలు తీసుకోవాలని ప్రిన్సిపాల్ లకు సూచించారు. ప్రతి పరీక్ష కేంద్రంలో నిబంధనల మేరకు ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. పరీక్షలను పారదర్శకంగా నిర్వహించాలని, విద్యార్థులకు నష్టం వాటిల్లకుండా అధ్యాపకులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రాక్టికల్ పరీక్షల నిర్వహణ తీరును ఇంటర్ విద్యాశాఖ కమిషనర్ పర్యవేక్షిస్తున్నట్లు ఆయన తెలిపారు.

## భక్తులకు ఇబ్బందులు లేకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలి





* మినీ మేడారం జాతరకు అన్ని ఏర్పాట్లు పూర్తి
* స్నాన ఘట్టాలు పరిశీలించి అధికారులకు తగు సూచనలు చేసిన మంత్రి సీతక్క
* వన దేవతలు శ్రీ సమ్మక్క సారలమ్మ లను దర్శించుకున్న రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు డాక్టర్ దనసరి అనసూయ సీతక్క

**ములుగు ప్రతినిధి ఫిబ్రవరి 09(సాక్ష్యం)** ములుగు జిల్లా తాడ్వాయి మండలం లోని మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ వన దేవతల ను దర్శించుకున్న రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు డాక్టర్ దనసరి అనసూయ సీతక్క మినీ మేడారం జాతర సందర్భంగా భక్తులకు అన్ని ఏర్పాట్లు చేశాం అని భక్తులకు ఇబ్బందులు లేకుండా అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలి ముందుగా జంపన్న వాగు స్నాన ఘట్టాలు పరిశీలించిన మంత్రి

అనంతరం మేడారం సమ్మక్క సారలమ్మ పూజరులతో సమావేశమైనారు అనంతరం మాట్లాడుతూ ఈ నెల 12 నుండి నాలుగు రోజుల పాటు జరిగే మినీ మేడారం జాతరకు 10 నుండి 20 లక్షల మంది భక్తులు వచ్చే అవకాశం ఉండడంతో దానికి అనుగుణంగా ఏర్పాట్లు చేయడం జరిగిందని, నాలుగు రోజులపాటు జరిగే జాతర సందర్భంగా నిరంతరం విద్యుత్ సరఫరా చేయడమే కాకుండా వైద్య సిబ్బంది 24 గంటల పాటు అందుబాటులో ఉంటాయి అని వైద్య శాఖ సిబ్బంది అన్ని రకాల మందులను అందుబాటులో ఉంచుకోవాలని, అత్యవసర సమయాలలో ఇబ్బందులకు గురయ్యే వారిని జిల్లా కేంద్రానికి తరలించడానికి వాహనాలు సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. గద్దెల ప్రాంతంలో క్యూలైన్ల వద్ద తొక్కిసలాట జరగకుండా చోరీ సంఘటన జరగకుండా పోలీస్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని జంపన్న వాగు, గద్దెల ప్రాంతం, మేడారం పరిసర ప్రాంతాలలో పారిశుధ్య కార్మికులచే నిరంతరం శుభ్రంచేయించాలని డభారీ సంఖ్యలో వాహనాలు వచ్చిన పక్షంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పార్కింగ్ స్థలాలలో వాహనాలు నిలిపే విధంగా చర్యలు

తీసుకోవాలని, నిరంతరం పోలీస్ శాఖ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని మంత్రి సీతక్క అన్నారు. ప్రస్తుతం ఎండలు మండిపోతున్న సందర్భంగా గద్దెల ప్రాంతంలో భక్తులకు ఇబ్బందులు కలగకుండా చలువ పందిర్లను ఏర్పాట్లు చేశామని దాదాపు 5 కోట్ల 30 లక్షల రూపాయలతో వివిధ పనులను పూర్తి చేయడం జరిగిందని వివరించారు. జాతరను పురస్కరించుకొని పలుచోట్ల ప్రత్యేకంగా మరుగుదొడ్లను ఏర్పాటు చేశామని, త్రాగునీటి కొరత ఏర్పడకుండా నిరంతరం నీటిని సరఫరా చేయడం జరుగుతుందని తెలిపారు. నాలుగు రోజుల పాటు జరిగే జాతరను పురస్కరించుకొని ఆర్టీసీ అధికారులు హనుమకొండ జిల్లా కేంద్రం నుండి నిరంతరం బస్సులను మేడారం నడిపించనున్నారని, జాతరకు వచ్చే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం వర్తిస్తుందని తెలిపారు. అమ్మవార్లను దర్శించుకోవడానికి వచ్చే భక్తులు తమ మొక్కులను చెల్లించుకొని తిరుగు ప్రయాణం కావాలని మంత్రి సూచించారు

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడా కుల అశోక్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ బానోత్ రవి చందర్ తో పాటు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా బ్లాక్ మండల గ్రామ నాయకులు పూజారులు తదితరులు పాల్గొన్నారు



## మైదానంలో తీవ్రంగా గాయపడ్డ రచిన్ రవీంద్ర

న్యూజిలాండ్ యంగ్ బ్యాటర్ రచిన్ రవీంద్ర మైదానంలో తీవ్రంగా గాయపడ్డాడు. ట్రై సిరీస్‌లో భాగంగా శనివారం పాకిస్థాన్‌తో జరిగిన మ్యాచ్‌లో రచిన్ తలకు గాయమైంది. బౌండరీ లైన్ వద్ద క్యాచ్ కోసం ప్రయత్నించిన అతడు బంతిని సరిగ్గా అంచనా వేయలేకపోయాడు. దీంతో బంతి అతడి తలకు బలంగా తగిలి రక్త స్రావం జరిగింది. ఈ నేపథ్యంలో క్రికెట్ ఫ్యాన్స్ పాకిస్థాన్ క్రికెట్ బోర్డుపై మండిపడుతున్నారు. ఎందుకంటే?ఈ మ్యాచ్ పాకిస్థాన్ లాహోర్‌లోని గడాఫీ స్టేడియంలో జరిగింది. ఈ స్టేడియాన్ని ఛాంపియన్స్ ట్రోఫీ కోసం ఇటీవల రెనొవేషన్ చేసి, రెండు రోజుల కిందటే పునఃప్రారంభించారు. అలా పునఃప్రారంభమైన తర్వాత స్టేడియంలో ఆడిన తొలి మ్యాచ్‌లోనే ఇలా జరగడంతో పీసీబీపై నెటిజన్లు విమర్శలు గుప్పిస్తున్నారు. నాసిరకం లైట్ల కారణంగానే రచిన్‌కు బంతి సరిగ్గా కనిపించలేదని అన్నారు. అంతేకాకుండా క్వాలిటీ లేని ఫ్లడ్‌లైట్లతో స్టేడియాలను ఆధునికీకరించారని ఆరోపిస్తున్నారు.

పాకిస్థాన్ స్టేడియాల రెనొవేషన్‌లో నాణ్యత లోపించిందని, దీని వల్ల యువ ఆటగాడు ఛాంపియన్స్ ట్రోఫీలో ఆడే అవకాశం కోల్పోయే ప్రమాదం ఏర్పడిందని అంటున్నారు. పాకిస్థాన్ స్టేడియాల్లో ఇంటర్నేషనల్ మ్యాచ్‌లను నిర్వహించేందుకు ఐసీసీ ఎలా అనుమతించిందని కామెంట్లు పెడుతున్నారు. పీసీబీ పాకిస్థాన్ స్టేడియాల్లో ఫ్లడ్‌లైట్ల క్వాలిటీని పెంచాలని అడుగుతున్నారు. ఫ్లడ్ లైట్ల నాణ్యత లోపం వల్లే రచిన్‌కు గాయమైందని, అతడు త్వరగా కోలుకోవాలని అతడు పోస్ట్ షేర్ చేశాడు. ప్లేయర్ల భద్రతను ఐసీసీ కట్టుబడి ఉండాలని మరో నెటిజన్ అన్నాడు. ప్రస్తుతం ఈ పోస్ట్‌లు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఈ మ్యాచ్ పాక్ ఇన్నింగ్స్ 37వ ఓవర్‌లో ఈ ఘటన జరిగింది. ఈ ఓవర్ మూడో బంతిని పాకిస్థాన్ బ్యాటర్ కుష్దిల్ షా స్క్వేర్ లెగ్ దిశగా స్వీప్ షాట్ కొట్టాడు. అక్కడే ఫీల్డింగ్ చేస్తున్న రచిన్‌కు బంతి ఈజీ క్యాచ్‌గా వెళ్లింది. కానీ, బంతిని అంచనా వేయడంలో విఫలమైన రచిన్ క్యాచ్ పట్టుకోలేదు.

## రోహిత్ వల్లే ఈ ఓటమి: జోస్ బట్లర్



టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ విధ్వంసకర బ్యాటింగే తమ ఓటమికి ప్రధాన కారణమని ఇంగ్లండ్ కెప్టెన్ జోస్ బట్లర్ అన్నాడు. బ్యాటింగ్‌లో 30-50 పరుగులు చేసుంటే ఫలితం మరోలా ఉండేదని అభిప్రాయపడ్డాడు. మూడు వన్డేల సిరీస్‌లో భాగంగా కటక్ వేదికగా ఆదివారం జరిగిన రెండో వన్డేలో టీమిండియా 4 వికెట్ల తేడాతో ఇంగ్లండ్‌ను ఓడించింది. ఈ గెలుపుతో మరో మ్యాచ్ మిగిలి ఉండగానే 2-0తో సిరీస్ కైవసం చేసుకుంది. ఈ మ్యాచ్ అనంతరం తమ ఓటమిపై స్పందించిన జోస్ బట్లర్.. బ్యాటింగ్‌లో తమ జట్టు ఇంకాస్త మెరుగైన ప్రదర్శన చేయాల్సిందని అభిప్రాయపడ్డాడు. రోహిత్ శర్మ ఒంటి చేత్తో తమ ఓటమిని శాసించాడని చెప్పాడు. 'ఈ మ్యాచ్‌లో మేం చాలా విషయాల్లో మెరుగ్గా రాణించామని అనుకున్నా. బ్యాటింగ్‌లో మెరుగైన ప్రదర్శనే చేశాం. అయితే ఎవరో ఒకరు జట్టు స్కోర్‌ను 350 వరకు తీసుకెళ్లాల్సింది. ఈ గెలుపు క్రెడిట్ రోహిత్ శర్మదే. అతను అద్భుతంగా బ్యాటింగ్ చేశాడు.వన్డే క్రికెట్‌లో గత కొన్నేళ్లుగా అతను ఇలానే రాణిస్తున్నాడు. స్కోర్ బోర్డుపై భారీ లక్ష్యాన్ని ఉంచాలనుకున్నాం. కానీ చేయలేకపోయాం. భారత్ మాత్రం అద్భుతంగా ఆడింది. మేం పవర్ ప్లేలో అద్భుతంగా ఆడాం. కానీ మాలో ఎవరో ఒకరు జట్టు స్కోర్ 330-350 వరకు తీసుకెళ్లాల్సింది. అప్పుడు కాపాడుకోవడానికి ఆస్కారం లభించేది. ఫలితాలు అనుకూలంగా లేకున్నా.. సానుకూల దృక్పథంలో ముందుకు సాగాలి.'అని జోస్ బట్లర్ చెప్పుకొచ్చాడు.

# రీఎంట్రీ ఇవ్వనున్న ఫఖర్ జమాన్

### 2025 ఛాంపియన్స్ ట్రోఫీలో ఆడే అవకాశం



**పాకిస్తాన్ క్రికెట్ జట్టులోకి తిరిగి రాబోతున్న స్టార్ ఓపెనర్ ఫఖర్ జమాన్ తనకు గత కొంతకాలంగా ఎదురైన ఆరోగ్య సమస్య గురించి తాజా వ్యాఖ్యలు చేశారు. గత ఏడాది %ు%20 ప్రపంచ కప్‌లో చివరిసారి పాకిస్తాన్ తరఫున ఆడిన ఫఖర్, ఆ తర్వాత జట్టుకు దూరంగా ఉంటూ వచ్చాడు. అయితే, తాజాగా 2025 ఛాంపియన్స్ ట్రోఫీకి ఎంపికైన అతను 10 కిలోల బరువు తగ్గినట్లు వెల్లడించాడు. ఫఖర్ జమాన్ పై తాను జట్టుకు దూరమైనప్పటి నుండి పలు వార్తలు వచ్చాయి. ముఖ్యంగా, పాకిస్తాన్ క్రికెట్ బోర్డు బాబర్ ఆజంను టెస్ట్ జట్టులో నుండి తొలగించినప్పుడు ఫఖర్ చేసిన ఓ ట్వీట్ వల్ల అతను ఇబ్బందుల్లో పడినట్లు వార్తలు వచ్చాయి. బాబర్‌ను తొలగించడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేస్తూ ఫఖర్ ట్వీట్ చేయగా, దాన్ని తప్పుగా అర్థం చేసుకుని పాకిస్తాన్ క్రికెట్ బోర్డు అతనికి షో-కాజ్ నోటీసు ఇచ్చిందని ప్రచారం జరిగింది.**

ఫఖర్ తాజాగా తన జట్టుకు దూరమైన అసలు కారణాన్ని వెల్లడించాడు. తనకు "హైపర్ థైరాయిడిజం" అనే హార్మోన్ల సమస్య వచ్చిందని, అందుకే 10 కిలోల బరువు తగ్గిపోయానని, దీనివల్ల కండరాలు బలహీనపడ్డాయని పాడ్‌కాస్ట్‌లో చెప్పాడు. "ఇది నా ఆరోగ్యానికి పెద్ద సవాల్. నేను కొన్ని నెలలు పూర్తిగా విశ్రాంతి తీసుకోవాల్సి వచ్చింది. కానీ ఇప్పుడు పూర్తిగా ఫిట్‌గా ఉన్నాను" అని ఫఖర్ స్పష్టం చేశాడు. ఇప్పుడిప్పుడే తన గేమ్‌ను మళ్లీ అందిపుచ్చుకుంటున్న ఫఖర్ జమాన్, తన ఆటపై తిరిగి దృష్టిపెట్టాడు. "దేశవాళీ క్రికెట్‌లో మొదటి నాలుగు నుండి ఐదు మ్యాచ్‌లు కష్టంగా అనిపించాయి. నేను ఎలా ఆడాలో మర్చిపోయినట్లు అనిపించింది. కానీ ఇప్పుడు నా రిథమ్ అందుకుంటున్నాను" అని చెప్పాడు."ఈ ఛాంపియన్స్ ట్రోఫీ నాకు చాలా ముఖ్యమైనది. నా శాయశక్తులా వినియోగించి, జట్టుకు మరింత చిరస్మరణీయంగా మార్చాలని అనుకుంటున్నాను" అని ఫఖర్ పేర్కొన్నాడు. 2017 ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్‌లో భారతదేశంపై విజయానికి కీలకంగా మారిన ఫఖర్, ఆ మ్యాచ్‌లో సెంచరీ చేసి 'మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు అందుకున్నాడు. ఇప్పుడు మళ్లీ అదే టోర్నమెంట్‌లో పాకిస్తాన్ కోసం తన ఉత్తమ ప్రదర్శన ఇవ్వాలని భావిస్తున్నాడు. , దక్షిణాఫ్రికాతో జరగబోయే ట్రై-సిరీస్, అలాగే 2025 ఛాంపియన్స్ ట్రోఫీ కోసం పాకిస్తాన్ జట్టు ప్రకటించబడింది. కెప్టెన్ మహ్మద్ రిజ్వాన్ నేతృత్వంలో బాబర్ ఆజం, ఫఖర్ జమాన్, షాహీన్ అఫ్రిది, హారిస్ రౌఫ్, నసీమ్ షా వంటి టాప్ ప్లేయర్లు జట్టులో ఉన్నారు.అన్నీ అనుకున్నట్లు జరిగితే, ఫఖర్ జమాన్ తిరిగి జట్టులో అదరగొట్టే అవకాశం ఉంది. తన ఆరోగ్య సమస్యల నుంచి కోలుకుని మళ్లీ గ్రౌండ్‌లో మెరుస్తాడా? ఛాంపియన్స్ ట్రోఫీలో తన ఆట తీరు ఎలా ఉండబోతోంది? అన్నది ఆసక్తిగా మారింది.

## రోహిత్ శర్మ ఎట్టకేలకు ఫామ్‌లోకి ..



గత 6 నెలలుగా పేలవ బ్యాటింగ్‌తో సతమతమైన టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ ఎట్టకేలకు ఫామ్‌లోకి వచ్చాడు. ఇంగ్లండ్‌తో కటక్ వేదికగా జరుగుతున్న రెండో వన్డేలో విధ్వంసకర శతకంతో చెలరేగాడు. ఇన్నింగ్స్ ఆరంభం నుంచి దూకుడుగా ఆడిన హిట్ మ్యాన్ భారీ సిక్స్‌లతో తన పాత ఆటను చూపించాడు. ఆదిల్ రషీద్ వేసిన 26వ ఓవర్‌లో రెండో బంతిని సిక్సర్ తరలించి 76 బంతుల్లో శతకాన్ని పూర్తి చేసుకున్నాడు. ఈ సెంచరీని రోహిత్ శర్మ చాలా నిశబ్దంగా సెలబ్రేట్ చేసుకున్నాడు. కనీసం హెల్మెట్ కూడా తీయకుండా బ్యాట్‌తోనే అభిమానులకు అభివాదం చేశాడు. పవర్ ప్లేలోనే 4 ఫోర్లు, 4 భారీ సిక్స్‌లు బాది 30 బంతుల్లోనే హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్న రోహిత్ శర్మ.. ఆ తర్వాత మరో మూడు సిక్స్‌లు, 5 ఫోర్లతో శతకం సాధించాడు. తనపై వచ్చిన విమర్శలకు ఆటతోనే బదులిచ్చాడు. అప్‌కమింగ్ ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025 ప్రారంభానికి ముందు విధ్వంసకర శతకంతో ప్రత్యర్థి జట్లకు హెచ్చరిక జారీ చేశాడు. వన్డే క్రికెట్‌లో రోహిత్ శర్మకు ఇది 32వ శతకం. భారత్ తరఫున వన్డేల్లో అత్యధిక శతకాలు చేసిన బ్యాటర్ల జాబితాలో విరాట్ కోహ్లీ, సచిన్ టెండూల్కర్ తర్వాత రోహిత్ శర్మ నిలిచాడు. రోహిత్ శర్మకు ఇది రెండో అత్యంత వేగమైన శతకం కావడం విశేషం. దాదాపు 16 నెలల తర్వాత రోహిత్ శర్మ వన్డేల్లో సెంచరీ సాధించాడు. సిక్సర్‌తో సెంచరీ మార్క్ అందుకోవడంపై అభిమానులు ప్రశంసల జల్లు కురిపిస్తున్నారు. ప్రత్యర్థులకు ఇక దబిడి దిబిడేనని కామెంట్ చేస్తున్నారు.

### క్రిస్ గేల్ రికార్డ్ బద్దలు కొట్టిన రోహిత్ శర్మ!

టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ చరిత్ర సృష్టించాడు. అంతర్జాతీయ వన్డేల్లో అత్యధిక సిక్స్‌లు బాదిన రెండో బ్యాటర్‌గా నిలిచాడు. ఈ క్రమంలో హిట్ మ్యాన్ యూనివర్సల్ బాస్, వెస్టిండీస్ దిగ్గజ బ్యాటర్ క్రిస్ గేల్ రికార్డ్‌ను బద్దలు కొట్టాడు. ఇంగ్లండ్‌తో కటక్ వేదికగా ఆదివారం జరిగిన రెండో వన్డేలో రోహిత్ శర్మ ఈ ఫీట్ సాధించాడు. ఈ మ్యాచ్‌లో శతకంతో చెలరేగిన రోహిత్ శర్మ మొత్తం 7 సిక్స్‌లు బాదాడు. మూడో సిక్స్ అనంతరం క్రిస్ గేల్ రికార్డును అధిగమించాడు. గస్ అట్కిన్సన్ వేసిన రెండో ఓవర్‌లో సిక్స్ బాదిన రోహిత్.. సకీబ్ మహ్మూద్ వేసిన మరుసటి ఓవర్‌లో మరో సిక్స్ కొట్టాడు. మహ్మూద్ వేసిన ఐదో ఓవర్‌లో మరో సిక్స్ కొట్టి క్రిస్ గేల్ అత్యధిక సిక్స్‌ల రికార్డ్‌ను అధిగమించాడు. క్రిస్ గేల్ 301 వన్డే మ్యాచ్‌ల్లో 331 సిక్స్‌లు బాదగా.. ప్రస్తుతం రోహిత్ శర్మ 337 సిక్స్‌లతో కొనసాగుతున్నాడు. హిట్ మ్యాన్ 266 వన్డేల్లోనే ఈ ఫీట్ సాధించాడు. ఈ జాబితాలో పాకిస్థాన్ మాజీ క్రికెటర్ షాహిద్ అఫ్రిది అగ్రస్థానంలో ఉన్నాడు. అతను 398 మ్యాచ్‌ల్లో 351 సిక్స్‌లు కొట్టాడు. మరో 14 సిక్స్‌లు బాదితే హిట్ మ్యాన్ అఫ్రిదిని కూడా అధిగమించనున్నాడు. ఛాంపియన్స్ ట్రోఫీ పూర్తయ్యేలోపు రోహిత్ ఈ ఘనతను అందుకునే అవకాశం ఉంది. మూడు ఫార్మాట్లలో కలిపి అత్యధిక సిక్స్‌లు బాదిన జాబితాలో రోహిత్ శర్మ ఇప్పటికే అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. అతను మూడు ఫార్మాట్లలో కలిపి 628 సిక్స్‌లు కొట్టాడు.

# కటక్ లో భారత్ ఘనవిజయం

- **4 వికెట్ల తేడాతో ఇంగ్లండ్ చిత్తు**
- **సిరీస్ టీమిండియా కైవసం!**
- **రోహిత్ శర్మ విధ్వంసకర శతకం**
- **రాణించిన అయ్యర్, అక్షర్ పటేల్**

ఇంగ్లండ్ పై టీ20 సిరీస్ గెలిచిన టీమిండియా... తాజాగా వన్డే సిరీస్ ను కూడా కైవసం చేసుకుంది. కటక్ లోని బారాబతి స్టేడియంలో జరిగిన రెండో వన్డేలో టీమిండియా 4 వికెట్ల తేడాతో ఇంగ్లండ్ పై జయభేరి మోగించింది. ఈ మ్యాచ్ లో టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ చేసిన ఇంగ్లండ్ 49.5 ఓవర్లలో 304 పరుగులకు ఆలౌట్ అయింది. 305 పరుగుల భారీ లక్ష్యాన్ని టీమిండియా 44.3 ఓవర్లలోనే ఛేదించింది. ఈ క్రమంలో 6 వికెట్లకు 308 పరుగులు చేసి విజయతీరాలకు చేరింది. టీమిండియా ఇన్నింగ్స్ లో కెప్టెన్ రోహిత్ శర్మ సెంచరీనే హైలైట్. ఇటీవల ఫామ్ లో లేక తీవ్రంగా ఇబ్బందులుపడిన రోహిత్ శర్మ ఎట్టకేలకు విమర్శలకు బ్యాట్ తో సమాధానం చెప్పాడు. 90 బంతులు ఎదుర్కొన్న హిట్ మ్యాన్ 12 ఫోర్లు, 7 భారీ సిక్సర్లతో 119 పరుగులు చేశాడు. మరో ఓపెనర్ శుభ్ మాన్ గిల్ 52 బంతుల్లో 60 పరుగులు చేయగా... శ్రేయాస్ అయ్యర్ 44, అక్షర్ పటేల్ 41 పరుగులు చేశారు. ఇంగ్లండ్ బౌలర్లలో ఒవెర్టన్ 2, గస్ అట్కిన్సన్ 1, అదిల్ రషీద్ 1, లియాం లివింగ్ స్టన్ 1 వికెట్ తీశారు. ఈ విజయంతో 3 వన్డేల సిరీస్ ను టీమిండియా 2-0తో కైవసం చేసుకుంది. దాంతో, ఈ నెల 12న జరిగే మూడో వన్డే నామమాత్రంగా మారింది. ఈ మ్యాచ్ కు అహ్మదాబాద్ లోని నరేంద్ర మోదీ స్టేడియం వేదికగా నిలవనుంది. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన ఇంగ్లండ్ 49.5



ఓవర్లలో 304 పరుగులకే ఆలౌటైంది. బెన్ డక్కెట్(56 బంతుల్లో 10 ఫోర్లతో 65), జోరూట్(72 బంతుల్లో 6 ఫోర్లతో 69) హాఫ్ సెంచరీలతో రాణించగా.. లియామ్ లివింగ్ స్టోన్(32 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్స్‌లతో 41), జోస్ బట్లర్(35 బంతుల్లో 2 ఫోర్లతో 34) కీలక ఇన్నింగ్స్ ఆడారు. భారత బౌలర్లలో రవీంద్ర జడేజా(3/35) మూడు వికెట్లు తీయగా.. మహమ్మద్ షమీ, హర్షిత్ రాణా, హార్దిక్ పాండ్యా, వరుణ్ చక్రవర్తి తలో వికెట్ తీసారు. అనంతరం భారత్ 44.3 ఓవర్లలో 6 వికెట్లకు 308 పరుగులు చేసి గెలుపొందింది. కెప్టెన్ రోహిత్ శర్మ(90 బంతుల్లో 12 ఫోర్లు, 7 సిక్స్‌లతో 119) శతక్కొట్టగా.. శుభ్‌మన్ గిల్(52 బంతుల్లో 9 ఫోర్లు, సిక్స్‌తో 60) హాఫ్ సెంచరీతో రాణించాడు. శ్రేయస్ అయ్యర్(47 బంతుల్లో 3 ఫోర్లు, సిక్స్‌తో 44), అక్షర్ పటేల్(43 బంతుల్లో 4 ఫోర్లతో 41 నాటౌట్) కీలక ఇన్నింగ్స్ ఆడారు. విరాట్ కోహ్లీ(5) మాత్రం తీవ్రంగా నిరాశపరిచాడు. ఇంగ్లండ్ బౌలర్లలో జేమీ ఓవర్టన్(2/27) రెండు వికెట్లు తీయగా.. ఆదిల్ రషీద్, లియామ్ లివింగ్ స్టోన్ తలో వికెట్ తీసారు. భారీ లక్ష్యచేధనకు దిగిన భారత్‌కు ఓపెనర్లు అదిరిపోయే ఆరంభాన్ని అందించారు. కెప్టెన్ రోహిత్ శర్మ భారీ సిక్సర్లతో విరుచుకుపడటంతో పవర్ ప్లేలోనే టీమిండియా వికెట్ నష్టపోకుండా 77 పరుగులు చేసింది. పవర్ ప్లేలోనే రోహిత్ శర్మ 30 బంతుల్లో హాఫ్ సెంచరీ సాధించగా.. తర్వాత శుభ్‌మన్ గిల్ 45 బంతుల్లో అర్ధ శతకం పూర్తి చేసుకున్నాడు. 136 పరుగుల భాగస్వామ్యంతో క్రీజులో పాతుకుపోయిన ఈ జోడీని జేమీ ఓవర్టన్ విడదీసాడు. శుభ్‌మన్ గిల్‌ను క్లీన్ బౌల్డ్ చేశాడు. క్రీజులోకి వచ్చిన విరాట్ కోహ్లీ తనదైన కవర్ డ్రైవ్‌తో బౌండరీ కొట్టాడు. కానీ అతన్ని ఆదిల్ రషీద్ పెవిలియన్ చేర్చాడు. ఈ పరిస్థితుల్లో శ్రేయస్ అయ్యర్‌తో కలిసి రోహిత్ శర్మ చెలరేగాడు. ఆదిల్ రషీద్ వేసిన 26వ ఓవర్‌లో రెండో బంతిని సిక్సర్ తరలించి 76 బంతుల్లో శతకాన్ని పూర్తి చేసుకున్నాడు. రోహిత్‌కు ఇది 32వ శతకం. సెంచరీ అనంతరం మరింత దూకుడుగా ఆడిన రోహిత్.. లివింగ్ స్టోన్ బౌలింగ్‌లో ఆదిల్ రషీద్‌కు క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. దాంతో మూడో వికెట్‌కు నమోదైన 70 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది. అక్షర్ పటేల్‌తో కలిసి శ్రేయస్ అయ్యర్(44) జట్టును విజయం దిశగా నడిపించాడు. హాఫ్ సెంచరీ ముంగిట అతను రనౌటయ్యాడు. క్రీజులోకి వచ్చిన కేఎల్ రాహుల్(10), హార్దిక్ పాండ్యా(10) నిరాశపర్చగా.. రవీంద్ర జడేజా(11 నాటౌట్) సాయంతో అక్షర్ పటేల్ విజయలాంఛనాన్ని పూర్తి చేశాడు.



# రోహిత్ ప్రాక్టీస్ ఆపేయడం ఉత్తమం

### విశ్రాంతి తీసుకోవడం చాలా మంచిది

### టీమిండియా మాజీ బ్యాటింగ్ కోచ్ సంజయ్ బంగర్

**పేలవ బ్యాటింగ్‌తో సతమతమవుతున్న టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ ప్రాక్టీస్ ఆపేయడం ఉత్తమమని టీమిండియా మాజీ బ్యాటింగ్ కోచ్ సంజయ్ బంగర్ అభిప్రాయపడ్డాడు. ప్రస్తుతం రోహిత్ శర్మ ఏం చేసినా పరుగులు రాని దశను ఎదుర్కొంటున్నాడని, ఇలాంటి పరిస్థితుల్లో ప్రాక్టీస్ చేయడం ఆపేసి, విశ్రాంతి తీసుకోవడం బెటరని తెలిపాడు. గత 6 నెలలుగా రోహిత్ శర్మ పరుగులు చేయలేకపోతున్నాడు.**

బంగ్లాదేశ్‌తో టెస్ట్ సిరీస్‌తో పాటు న్యూజిలాండ్‌తో సొంతగడ్డపై జరిగిన మూడు టెస్ట్‌ల సిరీస్‌లోనూ తీవ్రంగా నిరాశపరిచాడు. ఆస్ట్రేలియాతో ఐదు టెస్ట్‌ల బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలోనూ మూడు మ్యాచ్‌లు ఆడి 31 పరుగులే చేశాడు. ఆఖరి టెస్ట్ తుది జట్టు నుంచి స్వయంగా తప్పుకున్నాడు. దేశవాళీ టోర్నీ రంజీ ట్రోఫీలోనూ అదే తడబాటు కొనసాగించిన రోహిత్.. తాజాగా ఇంగ్లండ్‌తో జరుగుతున్న తొలి వన్డేలోనూ విఫలమయ్యాడు. 7 బంతుల్లో 2 పరుగులే చేసి వెనుదిరిగాడు. ఛాంపియన్స్ ట్రోఫీ 2025కి ముందు రోహిత్ శర్మ వైఫల్యం ఆందోళనకు గురిచేస్తోంది. హిట్ మ్యాన్ బ్యాటింగ్ గురించి అధికారిక బ్రాడ్‌కాస్టర్‌తో మాట్లాడిన సంజయ్ బంగర్ అతను ప్రాక్టీస్ మానేసి తన పాత బ్యాటింగ్ వీడియోలు చూడాలని చెప్పాడు. పరుగుల కోసం అతిగా ఆలోచించవద్దని సూచించాడు. 'ప్రస్తుతం ఏం చేసినా పరుగులు రాని దశను రోహిత్ శర్మ ఎదుర్కొంటున్నాడు. కొన్నిసార్లు అతి ప్రాక్టీస్ కూడా నష్టం చేస్తోంది. ఇలాంటి దశలో ప్రాక్టీస్ ఆపేసి విశ్రాంతి తీసుకోవడం ఉత్తమం. ఒంటరిగా తాను అద్భుతంగా ఆడిన వీడియోలను చూడాలి. అప్పుడెందుకు బాగా ఆడానో అర్థం చేసుకోవాలి. కొన్నిసార్లు ఇలా చేయడం ఫలితాన్ని ఇస్తోంది. రిథమ్ అందుకోవడానికి ఉపయోగపడుతోంది. అలా కాకుండా రన్స్ కోసం ప్రయత్నిస్తే పరిస్థితి మరింత దిగజారుతోంది. పరుగుల కోసం రోహిత్ శర్మ అతిగా ఆలోచించవద్దు'అని సంజయ్ బంగర్ సూచించాడు. ఇంగ్లండ్‌తో రెండో వన్డే ఆదివారం కటక్ వేదికగా జరగనుంది. ఈ మ్యాచ్‌లో రాణించడం రోహిత్ శర్మతో పాటు టీమిండియాకు కీలకం. లేదంటే ఛాంపియన్స్ ట్రోఫీకి ముందు రోహిత్ తీవ్ర విమర్శలు ఎదుర్కోవాల్సి ఉంటుంది. అద్భుతమైన ఆరంభం దక్కితేనే టీమిండియా భారీ స్కోర్లు చేయగలుగుతోంది.

# 'మజాకా'తో రీఎంట్రీ హ్యాపీగా వుంది

## ఇందులో నా క్యారెక్టర్ ఆడియన్స్ అందరికీ నచ్చుతుంది హీరోయిన్ అన్షు



పీపుల్స్ స్టార్ సందీప్ కిషన్ ల్యాండ్‌మార్క్ 30వ సినిమా 'మజాకా'కి ధమాకా మేకర్ త్రినాధరావు నక్కిన దర్శకత్వం వహిస్తున్నారు. ఈ చిత్రాన్ని ఎకె ఎంటర్టైన్మెంట్స్, హాస్య మూవీస్ బ్యానర్స్ పై రాజేష్ దండా నిర్మిస్తున్నారు. బాలాజీ గుత్తా సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఈ మాస్ ఎంటర్టైనర్లో రీతు వర్మ హీరోయిన్. మన్మధుడు ఫేమ్ అన్షు, రావు రమేష్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఇప్పటికే రిలీజైన టీజర్ కి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. ఈ హైలీ ఎంటర్ టైనింగ్ మూవీ శివరాత్రి కానుకగా ఫిబ్రవరి 26న థియేటర్లలో గ్రాండ్ గా విడుదల కానుంది. ఈ సందర్భంగా హీరోయిన్ అన్షు విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలని పంచుకున్నారు.

మీ పూర్తి పేరు అన్షు అంబానీ నా ?

-అంబానీ అనేది చాలా పాపులర్ సర్ నేమ్. అయితే నా ఇంటిపేరు అది కాదు. అసలు అంబానీ అనే పేరు నాకు ఎలా వచ్చిందో కూడా తెలీదు. నా వికిపీడియాలో కూడా అదే పేరు వుంది. అక్కడ ఎలా మార్చాలో కూడా తెలీదు. మీలాంటి వారు ఎవరైనా హెల్ప్ చేస్తే బావుంటుంది.(నవ్వుతూ) నా పేరు అన్షు. నాకు ఇంటి పేరు వుంది కానీ ఆ పేరు ఎక్కడ వాడలేదు. నేను సచిన్ సాగర్ ని పెళ్లి చేసుకున్నాను. ఇప్పుడు అన్షు సాగర్. అయితే సింపుల్ అండ్ స్వీట్ గా అన్షు ని పిలిస్తే హ్యాపీగా ఫీలౌతాను.

రెండు మూడు సినిమాల తర్వాత మళ్ళీ తెరపై కనిపించకపోవడానికి కారణం ?

-నేను 15 ఏళ్లకే ఇండస్ట్రీలో వచ్చేశాను. అప్పటికి అంత ఎమోషనల్ మెచ్యురిటీ లేదు. ఒకవేళ మన్మధుడు నా 25 ఏళ్ల వయసులో చేసి వుంటే సినిమాల్లోనే కొనసాగడానికి అలోచించేదాన్ని. అప్పటికి నా చదువు కూడా పూర్తి కాలేదు. లండన్ వెళ్ళిపోయాను. కాలేజ్ పూర్తి చేసి మాస్టర్స్ చేశాను. సైకాలజిస్ట్ అయ్యాను. సొంతగా క్లీనిక్ పెట్టాను. 24 ఏళ్లకి పెళ్లి చేసుకున్నాను. నాకు ఇద్దరు పిల్లలు. ఇది బ్యూటీఫుల్ జర్నీ.

-మళ్ళీ సినిమాల్లో చేయాలని వుండేది. మన్మధుడు రిలీజ్ కి వచ్చిన రెస్పాన్స్ నాకు చాలా గొప్ప కాన్ఫిడెన్స్ ఇచ్చింది. ఇంట్లో వారి సపోర్ట్ తో మళ్ళీ ఈ సినిమాతో తెరపైకి రావడం ఆనందంగా వుంది. ఇది గొప్ప అవకాశంగా భావిస్తున్నాను. ఇప్పుడు చాలా మంది ఫిల్మ్ మేకర్స్ క్యారెక్టర్స్ కోసం సంప్రదిస్తున్నారు. ఇందులో చాలా మదర్ రోల్స్ వున్నాయి. అయితే కేవలం ఒకే తరహ పాత్రలు చేయాలని లేదు. ఈ సినిమా రిలీజ్ తర్వాత దర్శక నిర్మాతలు మరిన్ని వైవిధ్యమైన పాత్రల కోసం అప్రోచ్ అవుతారనే నమ్మకం వుంది.

మీ రీఎంట్రీ కోసం ఈ కథని సెలెక్ట్ చేసుకోవడానికి కారణం?

-మజాకా లవ్లీ స్టొరీ. నాకు చాలా నచ్చింది. ప్రసన్న గారు ఈ కథ చెప్పినప్పుడు చాలా ఎంజాయ్ చేశాను. నవ్వుతూనే వున్నాను. నా క్యారెక్టర్ కు చాలా ఇంపార్టెన్స్ వుంది. చాలా హెవీ రోల్. 23 ఏళ్ల తర్వాత నేను మళ్ళీ తెరపై కనిపిస్తున్న ఈ సినిమా అందరిని అలరిస్తుందని, నా పెర్ఫార్మెన్స్ ని అందరూ ఇష్టపడతారనే నమ్మకం వుంది.

20 ఏళ్ల తర్వాత మళ్ళీ సెట్స్ లోకి రావడం ఎలా అనిపించింది ?

-చాలా నెర్వస్ ఫీలయ్యాను. న్యూ కమ్మర్ లానే అనిపించింది. అయితే టీంలో అందరూ ఎంతో సపోర్ట్ చేశారు. రెండు రోజులు తర్వాత అంతా కుదురుకుంది.

ఇందులో ఛాలెంజ్ గా అనిపించిన ఎలిమెంట్ ఏమిటి ?

-తెలుగు లాంగ్వేజ్. తెలుగు పాఠాలు నేర్చుకున్నాను. తెలుగు టీచర్ సురేఖ గారు చాలా ఓపికగా తెలుగు నేర్పించారు. చాలా హోం వర్క్ చేశాను. నేను బ్రిటిష్ ఇండియన్ ని. ఇప్పటికీ లండన్ లోనే ఉంటున్నాను. తెలుగు మాట్లాడటానికి నా వంతు ప్రయత్నం చేశాను. అది మీ అందరికీ నచ్చుతుందని ఆశిస్తున్నాను.

మజాకా లో మీ క్యారెక్టర్ ఎలా వుంటుంది ?

-నా క్యారెక్టర్ పేరు యశోద. తను హెడ్ స్ట్రాంగ్ స్టబన్ విమెన్. తనకి ఎమోషనల్ పెయిన్ వుంటుంది. అది ఆ పాత్రలో కనిపిస్తుంది. యశోద పాత్రలో లీనం కావడానికి నా వంతు ప్రయత్నం చేశాను.

డైరెక్టర్ త్రినాథ్ రావు నక్కిన గారితో వర్క్ చేయడం ఎలా ఎలా అనిపించింది ?

-త్రినాథ్ గారు లవ్లీ డైరెక్టర్. తనకి ఓర్పు చాలా ఎక్కువ. తనతో వర్క్ చేసినప్పుడు సినిమాకి లాంగ్వేజ్ బారియర్ కాదనిపించింది. తను స్వీట్ పర్సన్. ఆయనతో వర్క్ చేయడం చాలా ఆనందంగా వుంది.

రావు రమేష్ గారితో వర్క్ చేయడం గురించి ?

-రావు రమేష్ గారు జెంటిల్మెన్. చాలా సపోర్టివ్. చాలా ఓపికగా వుంటారు. ఆయన డబ్బింగ్ పూర్తి చేసి'అన్షు అద్భుతంగా చేశావ్'అని చెప్పడం చాలా ఎనర్జీ ఇచ్చింది. సెట్ లో అందరూ చాలా ఎనర్జిటిక్ అండ్ పాజిటివ్ గా వుంటారు.

సందీప్ కిషన్, రీతు వర్మతో కాంబినేషన్ సీన్స్ ఉన్నాయా ?

-ఉన్నాయి. సందీప్ వెరీ ఫన్నీ అండ్ కూల్. వెరీ నైస్ పర్సన్. రీతు వెరీ స్వీట్ అండ్ గ్రేస్ ఫుల్. మా మధ్య మంచి స్నేహం ఏర్పడింది. మేము కొన్ని బుక్స్ షేర్ చేసుకున్నాం.

హాస్య మూవీస్ ప్రొడక్షన్ గురించి ?

-హాస్య మూవీస్ అమెజింగ్ ప్రొడక్షన్ హౌస్. రాజేష్ గారు నైస్ పర్సన్. చాలా సపోర్ట్ చేశారు.

రాఘవేంద్ర సినిమాలో ప్రభాస్ గారితో వర్క్ చేయడం ఎలా అనిపించింది ?

- ప్రభాస్ గారు చాలా కైండ్ పర్సన్. వెరీ స్వీట్. అమెజింగ్ పెర్ఫార్మర్. తను హంబుల్ స్టార్.

ఎలాంటి పాత్రలు చేయాలని వుంది ?

-ఎలాంటి క్యారెక్టర్ చేసినా కథ పరంగా మంచి స్ట్రెంత్ వున్న క్యారెక్టర్స్ చేయడానికి ఇష్టపడతాను. మళ్ళీ నటించడానికే వచ్చాను. పెర్ఫార్మెన్స్ కి స్కోప్ వున్న క్యారెక్టర్స్ చేయాలని వుంది.

ఆల్ ది బెస్ట్

-థాంక్ యూ

# గోదారి గట్టు మీద రామచిలు కవే ఫుల్ వెర్షన్ విడుదల

విక్టరీ వెంకటేశ్ తాజా బ్లాక్ బస్టర్ 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమాలో గోదారి గట్టు మీద రామ చిలుకవే పాట ఎంత హిట్టయ్యిందో తెలిసిందే. చాలా



ఏళ్ల తర్వాత మళ్లీ మైక్ పట్టుకున్న రమణ గోగుల ఈ పాటతో తన మార్క్ చూపించారు. మూవీ ట్రైలర్ విడుదలైన నాటి నుంచి ఈ పాటపై రీల్స్ చేస్తూ నెటిజన్లు వైరల్ చేశారు. సోషల్ మీడియాలో ఈ పాట ఇప్పటికీ ట్రెండింగ్ లోనే ఉంది. తాజాగా ఈ పాటకు సంబంధించిన ఫుల్ వెర్షన్ ను మేకర్స్ యూట్యూబ్ లో విడుదల చేశారు. రమణ గోగుల, మధుప్రియ ఆలపించిన ఈ పాట సెన్సేషనల్ గా మారింది. ప్రముఖ దర్శకుడు అనిల్ రావిపూడి దర్శకత్వంలో తెరకెక్కిన సంక్రాంతికి వస్తున్నాం సినిమాలో హీరోయిన్లుగా ఐశ్వర్య రాజేశ్, మీనాక్షిచౌదరి నటించారు.




# "డ్యాన్స్ ఐకాన్ సీజన్ 2 వైల్డ్ ఫైర్" ఆడియెన్స్ ను మెస్మరైజ్ చేస్తుంది

– హోస్ట్ ఓంకార్

డాన్స్ లవర్స్ ను మెస్మరైజ్ చేసిన డ్యాన్స్ ఐకాన్ సీజన్ 1కు కొనసాగింపుగా డ్యాన్స్ ఐకాన్ సీజన్ 2 వైల్డ్ ఫైర్ ఫిబ్రవరి 14వ తేదీ నుంచి ఆహా ఓటీటీలో ప్రీమియర్ కు రెడీ అయ్యిందని ప్రముఖ యాంకర్ , దర్శకుడు,డాన్స్ ఐకాన్ సీజన్ 2 హోస్ట్ ఓంకార్ తెలిపారు. డ్యాన్స్ ఐకాన్ 1 ఎంత సక్సెస్ అయ్యిందో అందరికి తెలుసని, డాన్స్ ఐకాన్ 2 అంతకుమించి అలరించబోతుందని చెప్పారు. నగరంలోని ఓ ప్రముఖ హోటల్ నందు డాన్స్ ఐకాన్ 2 టీం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా హోస్ట్ ఓంకార్ మాట్లాడుతూ – "డ్యాన్స్ ఐకాన్ 2 వైల్డ్ ఫైర్" ను మీ ముందుకు తీసుకొస్తుండటం సంతోషంగా ఉంది. హీరోయిన్ ఫరియా అబ్దుల్లా హోస్ట్, శేఖర్ మాస్టర్ సెకండ్ టైమ్ ఈ షోకు జడ్జ్ గా వ్యవహరిస్తున్నారు. డ్యాన్స్ ఐకాన్ 2 వైల్డ్ ఫైర్ మీకు ఓవరాల్ ఎంటర్ టైన్ మెంట్ ఇస్తుంది. డ్యాన్స్, ఎంటర్ టైన్ మెంట్..ఇలా మీకు కావాల్సిన ప్రతి ఎలిమెంట్ మా షోలో ఉంటుంది. డ్యాన్స్ ఐకాన్ 2 – వైల్డ్ ఫైర్లో ఐదుగురు కంటెస్టెంట్స్ మిమ్మల్ని సర్ ప్రైజ్ చేస్తారు. పంచభూతాల్లాంటి వారి పర్ ఫార్మెన్స్ ప్రేక్షకులను మెస్మరైజ్ చేస్తుంది. ముఖ్యంగా ఇద్దరు పిల్లల పర్ ఫార్మెన్స్ టాక్ ఆఫ్ ది టౌన్ అవుతుంది. ముగ్గురు హోస్ట్ లతో పాటు మరో నలుగురు మెంటార్స్ ఉంటారు,. డ్యాన్సర్ జాను లైరి, ప్రకృతి, మానస్, దీపిక ఈ నలుగురు మెంటార్స్ ఉంటారు. డ్యాన్స్ ఐకాన్ 2 – వైల్డ్ ఫైర్ లో ఫస్ట్ రౌండ్ విజేతలను మెంటార్స్ నిర్ణయిస్తే, సెకండ్ రౌండ్ లో ఎవరు విజేతలు అనేది ప్రేక్షకులు తమ ఓటింగ్ ద్వారా డిసైడ్ చేస్తారు. డ్యాన్స్ ఐకాన్ 2 – వైల్డ్ ఫైర్ చేసే అవకాశం ఇచ్చిన ఆహాకు థ్యాంక్స్ . డ్యాన్స్ ఐకాన్ 2 – వైల్డ్ ఫైర్ హోల్ సమ్ ఎంటర్ టైన్ మెంట్ ఇచ్చే కంప్లీట్ డ్యాన్స్ షో. అని అన్నారు. అనంతరం డాన్స్ ఐకాన్ 2 మెంటర్స్ మానస్, దీపిక మాట్లాడుతూ సీరియల్ లో భార్యాభర్తలుగా నటిస్తూ వచ్చామని, ఈ డ్యాన్స్ షోలో మాత్రం మెంటర్లుగా ఒకరితో మరొకరు పోటీపడబోతున్నామని తెలిపారు.ఇటువంటి అవకాశం కల్పించిన ఓంకార్ కు ధన్యవాదాలు తెలియజేశారు. డ్యాన్స్ ఐకాన్ 2 ఊహలకు అందనివిధంగా అద్భుతంగా ప్రతి ఒక్కరిని ఆకట్టుకుంటుందని చెప్పారు . ఈ సమావేశంలో మెంటర్ ప్రకృతి,డాన్స్ మాస్టర్ యశ్ తదితరులు పాల్గొన్నారు.

# భారీ రెస్పాన్స్ అందుకుంటోంది

అక్కినేని నాగ చైతన్య, సాయి పల్లవి జంటగా నటించిన చిత్రం తండేల్. ఫిబ్రవరి 7న విడుదలైన ఈ చిత్రం ప్రేక్షకుల నుంచి భారీ రెస్పాన్స్ అందుకుంటోంది. అంచనాలను మించి విజయవంతంగా బాక్సాఫీస్ వద్ద దూకుడును ప్రదర్శిస్తోంది.ముఖ్యంగా నాగ చైతన్య నటన అదిరిపోయిందని ప్రేక్షకులు చెబుతున్నారు. దేశభక్తి ఎలిమెంట్స్‌తో అందమైన ప్రేమకథను చూపించారని అంటున్నారు. సాయి పల్లవి, నాగ చైతన్య ఇద్దరూ పోటీపడి మరీ నటించారు.సినిమా అంతా ఒక ఎత్తు అయితే, చివరి 20 నిమిషాల సినిమాను దర్శకుడు మరో లేవల్‌కు తీసుకువెళ్లారు. క్లైమాక్స్‌లో నాగ చైతన్య నటనకు



ఎవరైనా ఫిదా అవ్వాల్సిందే.చందు మొండేటి సినిమాను తన దర్వకత్వంతో కట్టిపడేశాడు.ఇదింతా ఒక ఎత్తు అయితే, దేవి శ్రీ ప్రసాద్ ఇచ్చిన సంగీతం మరో ఎత్తు అని ప్రశంసలు కురిపిస్తున్నారు. పాటలతో పాటు, నేపథ్య సంగీతం కూడా ఆకట్టుకుంటుంది. మరోవైపు కలెక్షన్లలో కూడా 'తండేల్' సత్తా చాటుతోంది.'తండేల్' సినిమాకు తొలి రోజు ప్రపంచ వ్యాప్తంగా సుమారు రూ. 21.27 కోట్ల గ్రాస్ కలెక్షన్స్‌ను సాధించింది. 41.20 కోట్ల గ్రాస్ కలెక్షన్స్ వచ్చినట్లు మేకర్స్ "బ్లాక్ బస్టర్ లవ్ సునామీ" అంటూ సోషల్ మీడియా ద్వారా అధికారికంగా ప్రకటించారు.ఆదివారంతో ఈ సినిమా రూ. కోట్ల క్లబ్‌లో చేరడం ఖాయంగా కనిపిస్తోంది. అలాగే ఓవర్సీస్‌లో 500K డాలర్స్‌కుపైగా వసూలు అయినట్లు మూవీ టీమ్ తెలిపింది. తండేల్ సినిమా రూ.100 కోట్లు సాధిస్తుందని చిత్ర యూనిట్ మొదటి నుంచి కూడా నమ్మకంగా ఉంది. ఇప్పుడు కలెక్షన్లను చూస్తుంటే ఇది సాధ్య అయ్యేలాగే కనిపిస్తోంది. ఇప్పట్లో మరే పెద్ద సినిమా లేకపోవడంతో తండేల్ రూ.100 కోట్లు చేరడం ఖాయమని అక్కినేని అభిమానులు చెబుతున్నారు.



# పెళ్లి మాత్రమే జరిగింది..

నటి సాక్షి అగర్వాల్ తన వైవాహిక జీవితం గురించి బోల్డ్ కామెంట్స్ చేశారు.తనకు పెళ్లి మాత్రమే అయిందని, హనీమూన్ ఇంకా జరగలేదని ఈ భామ వెల్లడించింది. ఆ వివరాల్లోకి వెళ్తే..మోడల్‌గా కెరీర్ ప్రారంభించిన , ఆ రంగంలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు దక్కించుకున్నారు.ఆమె అనేక వాణిజ్య ప్రకటనలతో పాటు ఫోటో షూట్‌లలో కనిపించారు. ఆ తర్వాత సినీ రంగంలో అడుగుపెట్టి పలు చిత్రాల్లో నటించారు. 2013లో ఆమె తమిళ చిత్రం "రాజా రాణి"లో నటించడం ద్వారా తన సినీ రంగ ప్రవేశం చేసింది. ఆ తరువాత, ఆమె అనేక విజయవంతమైన చిత్రాలలో నటించింది, వాటిలో కొన్ని "కాథీ", "విశ్వాసం" , "టెడ్డీ" సినిమాలు ఉన్నాయి.సాక్షి అగర్వాల్ రెండుసార్లు ఫిల్మ్‌ఫేర్ అవార్డ్స్ కూడా అందుకున్నారు.జిగర్తాండ,విశ్వాసం సినిమాలో నటనగానూ సాక్షి అగర్వాల్ అవార్డ్స్ అందుకోవడం జరిగింది.కమల్ హాసన్ హొస్ట్ చేసిన బిగ్ బాస్ సీజన్ 3లో సాక్షి పాల్గొన్నారు. ఈ షో ఆమెకు ఫుల్ పాపులారిటీని తెచ్చిపెట్టింది. ఇక సాక్షి అగర్వాల్ జనవరి 2, 2025న తన చిరకాల స్నేహితుడు నవనీత్‌ను వివాహం చేసుకున్నారు.వీరి వివాహం గోవాలో జరిగింది.పెళ్లి తర్వాత కూడా సాక్షి అగర్వాల్ సినిమాల్లో నటిస్తున్నారు.సాక్షి అగర్వాల్ తాజాగా ఓ ఇంటర్వ్యూలో తన వైవాహిక జీవితంపై షాకింగ్ కామెంట్స్ చేశారు.సినిమా

షూటింగ్‌ల్లో బిజీగా ఉండటం వల్ల ఇంకా వైవాహిక జీవితం ప్రారంభించలేదని సాక్షి చెప్పుకొచ్చింది. పెళ్లి మాత్రమే అయిందని, సినిమా ప్రమోషన్స్‌లో బిజీగా ఉండటం వల్ల వైవాహిక జీవితానికి టైమ్ కేటాయించలేదని ఈ భామ తెలిపింది. అయితే వాలెంటైన్స్ డే కోసం తమిళనాడు అంతా ట్రిప్ ప్లాన్ చేసుకున్నామని,ఆ తర్వాత యూరప్‌లో హనీమూన్‌కి వెళ్లాలని అనుకుంటున్నామని సాక్షి అగర్వాల్ చెప్పుకొచ్చింది.

# 'యానిమల్ ఆరాధ్య' ఫోటో సిరీస్ ను ఆవిష్కరించిన రాంగోపాల్ వర్మ

ప్రముఖ స్టిల్స్ ఫోటోగ్రాపర్ నవీన్ కళ్యాణ్ భారతీయ సినీ చరిత్ర లో తొలి సారిగా ఓ విప్లవాత్మక ఫోటో సిరీస్ కి శ్రీకారం చుట్టారు. ఆరాధ్య దేవి ప్రదాన పాత్రతో రామ్ గోపాల్ వర్మ నేతృత్వంలో తెరకెక్కిన 'శారీ' చిత్రం త్వరలో విడుదల అవుతున్న విషయం తెలిసిందే! ఆ చిత్ర హీరోయిన్ ఆరాధ్య దేవి తో నవీన్ కళ్యాణ్ 'యానిమల్ ఆరాధ్య' టైటిల్ తో ఫోటో సిరీస్ రూపొందించి సరికొత్త ప్రయోగం చేసాడు. హైదరాబాద్ లోని ఓ పబ్ లో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రామ్ గోపాల్ వర్మ హాజరై ఫోటో సిరీస్ ని ఆవిష్కరించారు.

ఈ ఫోటో సిరీస్ లోని అంత్యంత ప్రత్యేకత ఏమిటంటే ఇంతవరకూ భారతీయ సినీ చరిత్ర లో ఇంత వినూత్న తరహా లో ఫోటోలను తీయడం జరగలేదు. అందువల్ల ఇది సమ్ థింగ్ స్పెషల్ ఫోటో సిరీస్ అని ఫోటోగ్రాఫర్ నవీన్ కళ్యాణ్ చెబుతున్నారు. అందమైన ఆరాధ్యదేవిని ఒక వైల్డ్ యానిమల్ కంపేరిజన్ తో సరికొత్త క్రియేటివిటీ తో, ఆమెలోని అందాన్ని అడివి



మృగాలతో మిక్స్ చేసిన హై ఫ్యాషన్ ఫోటో సిరిస్ గా రూపొందించారు.

ఈ వైల్డ్ ఫోటో లలో ఆరాధ్య ని అడివి జంతువులైన మాకావు , ఇగువానా , కొండచిలువ, నల్ల హంస, ఆస్ట్రిచ్ మరియు రేస్ గుర్రంల తో కలిసి కళ్యాణ్ ఈ అధ్భుతమైన చిత్రాలను తన కెమెరాలో భందించారు. ఈ ఫోటో షూట్ కు ప్రణతి వర్మ కాస్టుమ్ డిజైనర్ గా వ్యవహరించారు. చూపు మరల్చనీయకుండా చేసే ఈ ఫోటో సిరిస్ స్వేచ్ఛకు, నిర్భయానికీ ప్రతీకగా ఉన్నాయి.

ఆవిష్కరణ తరువాత దర్శక నిర్మాత రామ్ గోపాల్ వర్మ మాట్లాడుతూ –"అడవి మృగలంటేనే అందరు భయపడతారు...ఎందుకంటె అవి మనల్ని ఏం చేస్తాయన్నది మనం ఊహించ లేము. అలాంటిది మా హీరోయిన్ ఆరాధ్య ఎంతో ధైర్యంగా వాటిని కలుపుగోలుగా మచ్చిక చేసుకుని ఈ ఫోటో సిరీస్ చేసింది. ఇలా అడివి జంతువులతో ఒక అమ్మాయి ఫోటో షూట్ చేయడం సమ్ థింగ్ స్పెషల్ భారతీయ సినీ చరిత్ర లో ఇంత వినూత్న తరహా లో చిత్రీకరించిన ఫోటోగ్రాఫర్ నవీన్ కళ్యాణ్ ను అభినందిస్తున్నాను. ఇక ఆరాధ్య దేవి గురించి చెప్పాలంటే కేరళకు చెందిన అమ్మాయి – ఇంతకు ముందు శ్రీలక్ష్మి అనే పేరుతో సాగింది. ఆరాధ్యను ఓ ఇన్ స్టా రీల్ లో తొలుత శారిలో చూసాను. ఆ తరువాత ఈ అమ్మాయి సైకలాజికల్ థ్రిల్లర్ కథ 'శారీ' చిత్రం లో కథానాయకి గా సరిపోతుందని సినిమా పూర్తి చేసాం. ఈ నెల 28న విడుదలకు సన్నాహాలు జరుగుతున్నాయి. అప్పుడు ఆ శారీ లో వున్నాఅమ్మాయి ఈ విధంగా చుడోచ్చనేది నవీన్ కళ్యాణ్ మదిలో మెదిలిన ఆలోచన. ఈ క్రెడిట్ అంతా అతనిదే!" అన్నారు.

స్టిల్స్ ఫోటోగ్రాపర్ నవీన్ కళ్యాణ్ మాట్లాడుతూ – "నేను అర్జివి సర్ వద్ద పదేళ్లుగా వర్క్ చేస్తున్నాను. ఫస్ట్ నుండి కూడా నన్ను సర్ బాగా సప్పోర్ట్ చేస్తున్నారు. అయితే ఓ రోజు నన్ను ఆఫీస్ కి పిలిపించి శారీ చిత్రంలోని ఓ పాటను చూపించారు. పాటలు చాల బాగున్నాయి. ఆరాధ్య ఆ పాటల్లో చాలా అందంగా హుందాగా కనిపించింది. అయితే అరధ్యను ప్రత్యేకంగా ఓ ఫోటో షూట్ చేద్దామని అడిగాను. దానికి ఆర్జీవి సర్ ఎప్పుడూ రెగ్యులర్ గా వుండే ఫోటోలు కాదు ఏదైనా డిఫరెంట్ చెయ్యి అన్నారు. అప్పుడు వైల్డ్ యనిమల్స్ తో ఓ ఫోటో షూట్ చేద్దామని అనుకుంటున్నానని చెప్పా! మరి నీ ఓకేనా అంటే అవి వైల్డ్ యనిమల్స్ కదా మైంటైన్ చేయగలవా అన్నారు. సరే అనుకుని వాటితో షూటింగ్ చేసాము. నాకైతే కెమెరా తో పని కాని ఆ పాము, ఇగువాన వంటి ఒళ్ళు జలదరించే వాటితో ఆరాధ్య ఎంతో ఫ్రెండ్లీ గా ఫోటో షూట్ కి సహకరించింది." అన్నారు.

ఆరాధ్య దేవి మాట్లాడుతూ – "ఈ ఫోటో షూట్ గురించి ఆర్జీవి సర్ చెప్పినపుడు నేను కాస్త ఆలోచించాను! కొత్తదనం కోసం పరితపించే ఆర్జీవి సర్ ఊరికే చెప్పారు. ఏ మాత్రం సంకోచించకుండా ఒప్పుకున్నాను. ఆర్జీవి సర్, నవీన్ కళ్యాణ్ గారి ఎంకరేజ్మెంట్ తో ఈ ఫోటో షూట్ పూర్తి చేశాను. వైల్డ్ యనిమల్స్ అంటే అందరికి భయమే షూట్ జరుగుతున్న పుడు నాకు కూడా అస్త్రిచ్ తో ఓ సారి భయమేసింది."అన్నారు.

కాస్టుమ్ డిజైనర్ ప్రణతి వర్మ – "నవీన్ కళ్యాణ్, ఆర్జీవి సర్ ఈ కాన్సెప్ట్ చెప్పినపుడు వైల్డ్ యనిమల్స్ తో ఫోటో షూట్ అనగానే ఇదేదో కొత్తగా వుంది అనుకున్నాను ఓ చాలెంజ్ గా తెసుకున్నాను. యం టి వి వంటి పాపులర్ మ్యూజిక్ చానల్ లో ఓ సారి ఓ వీడియో ఆల్బం చూసాను....ఆ రిఫరెన్స్ తీసుకుని ఈ షూట్ కి డిజైన్ చేయడం జరిగింది."అన్నారు.

ఆ తరువాత రామ్ గోపాల్ వర్మతో ప్రశ్న జవాబుల కార్యక్రమం జరిగింది.

Editor, Printed, Published and Owned by Sudheer Kumar, Printed at Ratna Graphics , # 2-3-703/7, Thirumala Nagar Colony, Opposite : Police Line , Amberpet, Hyderabad-500013, Published At H.NO. 6-3-553/G2, ClassicCourt Anexa, opp: NKM Grand, Erramanzil Colony, Somajiguda, Hyderabad-500038, T.S. E-Mail: info.southindiatimes@gmail.com. ,Contact :9000657700. RNI NO. APTEL/2012/46756